# మహబూబ్‌నగర్ వార్త



నాగర్‌కర్నూల్ / వనపర్తి / జోగులాంబ గద్వాల్ / నారాయణపేట


# జర్నలిస్టు వృత్తి ఎంతో బాధ్యతాయుతమైనది

**● సమాజసేవ చేసే జర్నలిస్టులు ఆరోగ్యంపై దృష్టి పెట్టాలి ● నారాయణపేట జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్**





సమావేశానికి హాజరైన విలేఖరులు, మాట్లాడుతున్న నారాయణపేట జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్

**నారాయణపేట టౌన్, ఆగస్టు 30 ప్రభాతవార్త:** జర్నలిస్టు వృత్తి సమాజంలో ఎంతో బాధ్యత యుత మైనదని ప్రజల సమస్యలను పరిష్కరింప చేయడంలో వారి పాత్ర ఎంతో కీలకమని, అలాంటి జర్నలిస్టులు ప్రజలకు సేవ చేయాలంటే ఆరోగ్యం ముఖ్యమని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ తెలిపారు. యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ ఐజేయూ ఆధ్వర్యంలో నారాయణపేట లైన్స్ క్లబ్, హైదరాబాద్ మలక్ పేట్ యశోద హాస్పిటల్, శ్రీ నేత్రా సనత్ నగర్ వారి సహకారంతో జిల్లా కేంద్రంలోని ఎస్.ఆర్. గార్డెన్ లో శనివారం జర్నలిస్టులు, వారి కుటుంబ సభ్యులకు ఉచిత మెగా వైద్య ఆరోగ్య శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్, జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మలక్‌పేట్ యశోద ఆస్పత్రి వైద్య బృందం ఇక్కడికి వచ్చి జర్నలిస్టులకు, వారి కుటుంబీకులకు వైద్య పరీక్షలు నిర్వహించడం సంతోష కరమైన విషయమన్నారు. ఐజేయూ యూనియన్ సభ్యులను అభినందించారు. జర్నలిజం అనేది ఒత్తిడి తో కూడుకున్న వృత్తి అని, వార్తా సేకరణలో నిమగ్నమై సమయానికి తినకుండా జర్నలిస్టులు పని చేస్తారని, ఇలాంటి శిబిరాల సమయంలో వారు ఆరోగ్య పరీక్షలు చేసుకోవాలన్నారు. ముఖ్యంగా గుండె కు సంబంధించిన పరీక్షలు తప్పక చేసుకోవాలన్నారు. జర్నలిస్టులు ప్రజల కోసం సేవ చేయాలంటే ముందు వారికి ఆరోగ్యమే ప్రధానం అన్నారు. జర్నలిజం అనేది చాలా బాధ్యతతో చేసే పని అన్నారు. జర్నలిస్టులు ఆరోగ్యం పట్ల శ్రద్ధ చూపాలని, ఏదైనా రుగ్మత వచ్చినప్పుడే హాస్పిటల్ కు వెళ్తారని, కానీ అలా కాకుండా ఆరు నెలలు, లేదా సంవత్సరానికి ఒకసారి ఆరోగ్య పరీక్షలు చేసుకోవాలని సూచించారు. పోలీసు శాఖలో మెన్ పవర్, వెహికల్ పవర్ ఉంటాయన్నారు. శరీరం కూడా ఒక ఆర్గానిక్ యంత్రం లాంటిదని, దానికి పరీక్షలు అవసరమన్నారు. ఈసీజీ, టుడీకో, రక్త పరీక్షల లాంటి బేసిక్ పారామీటర్స్ చూసుకోవాలన్నారు. ఒత్తిడితో కూడిన ఈ వృత్తిలో ఆహారపు అలవాట్లు, దినచర్య అలవర్చుకోవాలని కోరారు. అదేవిధంగా వర్కింగ్ జర్నలిస్ట్ ఐజేయు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మధుగౌడ్ మాట్లాడుతూ ఒకప్పటి జర్నలిజానికి, నేటి జర్నలిజానికి చాలా మార్పు వచ్చిందని, పోటీతత్వం పెరిగిందని తెలిపారు. జర్నలిస్టులు ఉచిత సేవచేస్తూ తమ ఆరోగ్యాన్ని పట్టించుకోకుండా కేవలం పేరు కోసం వార్తలు ఇస్తుంటారని తెలిపారు. ఇదో పవిత్రమైన వృత్తియని, జర్నలిస్టుల ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకుని ప్రెస్‌అకాడమీ ఛైర్మన్ శ్రీనివాసరెడ్డి, తమ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు విరహత్ అలీ సూచన మేరకు నారాయణపేటలో యూనియన్ ఆధ్వర్యంలో ఈ ఉచిత ఆరోగ్య శిబిరాన్ని నిర్వహిస్తున్నామని చెప్పారు. సోషల్ మీడియా ప్రాబల్యం ఎక్కువైందని నిజా నిజాలు తెలియకుండా వార్తలను వ్యాప్తి చేస్తున్నారన్నారు. జర్నలిజం నైతిక విలువలను కాపాడుకునేందుకు వచ్చే నెల జిల్లాలో జర్నలిస్టులకు శిక్షణా తరగతులను నిర్వహించే ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. ఆరోగ్యమే మహాభాగ్యమని, ఆరోగ్యంపై దృష్టి పెడితే విజయం సాధించవచ్చనీ అన్నారు. సేవాదృక్పథంతో సమాజానికి సేవ చేస్తున్న జర్నలిస్టులు ఆరోగ్యంగా ఉండాలని ఆయన ఆకాంక్షించారు. ఇకపై తమ యూనియన్ ఆధ్వర్యంలోచేపట్టే కార్యక్రమాలకు కూడా కలెక్టర్, ఎస్పీలు సహకారం అందించాలని మధు గౌడ్ కోరారు. శిబిరానికి సహకరించిన లయన్స్ క్లబ్ సభ్యులకు, మలక్ పేట్ యశోద ఆస్పత్రి యాజమాన్యానికి ఈ సందర్భంగా ఆయన కృతజ్ఞతలు తెలిపారు. జిల్లా కలెక్టర్, ఎస్పీలతోపాటు మిగతా ప్రముఖులను యూనియన్ సభ్యులు ఘనంగా సత్కరించారు. కలెక్టర్, ఎస్పీ కలిసి శిబిరంలో ఏర్పాటు చేసిన ఈసీజీ టుడి ఇకో పరీక్షల కేంద్రాన్ని ప్రారంభించి, శిబిరంలో ఉన్న మిగతా అన్ని వైద్య పరీక్షల కేంద్రాలను వారు పరిశీలించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పౌర సంబంధాల శాఖ అధికారి ఎంఏ రషీద్, టియుడబ్ల్యూజేఐజేయూ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు కోయిలకొండ నారాయణరెడ్డి, శివశంకర్, యూనియన్ వైద్య విభాగ కన్వీనర్ గద్వాల సంజీవ్ కుమార్, సభ్యులు నక్క శ్రీనివాస్, గణపరఘు, రాజేష్‌కుమార్, సులిగం సురేష్ కుమార్‌తో పాటు యూనియన్ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# సమర్థవంతంగా ప్రజలకు సేవలందించాలి

**● మహబూబ్‌నగర్ జిల్లా ఎస్పీ డి.జానకి**



శాంతిభద్రతలపై వివరాలను అడుగుతున్న జిల్లా ఎస్పీ డి. జానకి

**చిన్న చింతకుంట, ఆగస్టు30 ప్రభాతవార్త :** ప్రజారక్షణ ధ్యేయంగా పోలీసులు సమర్థవంతంగా సేవలందించాలని జిల్లా ఎస్పీ డి.జానకి తెలిపారు. శనివారం వార్షిక తనిఖీలో భాగంగా సిసి కుంట పోలీస్ స్టేషన్‌ను ఎస్పీ సందర్శించారు. స్టేషన్ సిబ్బంది విధులు, రికార్డులను, పరిసరాలను పరిశీలించి తగు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ సిబ్బంది సేవలపై ఏవైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకు వస్తే పరిశీలిస్తామన్నారు, విధుల విభజన (ఫంక్షనల్ వర్టికల్స్) ప్రకారం సమర్థవంతంగా సేవలందించాలన్నారు. ప్రజలతో మర్యాదపూర్వకంగా వ్యవహ రించి, స్టేషన్‌కు వచ్చే ఫిర్యాదుదారులతో స్నేహ పూర్వకంగా వ్యవహరించాలన్నారు. స్టేషన్ పరిధిలో శాంతిభద్రతలు కాపాడుతూ అవాంఛనీయ సంఘ టనలు తలెత్తకుండా ప్రముత్తంగా ఉండాలన్నారు. రౌడీ షీటర్లు, సస్పెక్ట్ షీట్లను నవీకరించాల్సిన అవసరాన్ని గుర్తుచేశారు. ప్రతి కేసులో నాణ్యత మరియు పారదర్శకతతో విచారణ జరిపి, శిక్షలశాతం పెంచే దిశగా కృషి చేయాలని సూచించారు. పోలీస్ స్టేషన్‌లలో 5ఎస్ అమలు తీరును పరిశీలించి, ఫైళ్ల నిర్వహణ పద్ధతులపై మార్గనిర్దేశం చేశారు. స్టేషన్ పరిధిలో రోడ్డు ప్రమాదాలు జరగకుండా ఉండేందుకు ట్రాఫిక్ నియంత్రణపై జాగ్రత్తగా పర్యవేక్షించాలని ఎస్పీ తెలిపారు. ట్రాఫిక్ పట్ల ప్రతి పోలీస్ అధికారి ప్రత్యేక శ్రద్ధ చూపాలని, రోడ్డు భద్రతా చర్యలను తీసుకోవాలన్నారు. ట్రాఫిక్ నియమాలపై అవగాహన పెంచే కార్యక్రమాలు నిర్వహించాలని, హెల్మెట్ ధరించని ద్విచక్ర వాహన దారులకు లైసెన్స్ లేకుండా వాహనం నడుపుతున్న వారికి కఠిన చర్యలు తీసుకోవాలన్నారు.

ప్రమాదాల నివారణకు విజిబుల్ పోలీసింగ్‌ను మరింతగా పెంచాలని, రాత్రి పెట్రోలింగ్ ముమ్మరంగా నిర్వ హించాలని తెలిపారు. ప్రజా రక్షణే తమ ధ్యేయమని పోలీసులు ఎల్లవేళలా అందుబాటులో ఉండాలని స్పష్టం చేశారు. గ్రామాలలో శాంతిభద్రతలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని ఆమె సూచించారు. ఎస్పి వెంట భూత్పూర్ సీఐ రామకృష్ణ, సీసీ కుంట ఎస్సై రామ్‌లాల్ నాయక్, ఏఎస్ఐ వెంకటస్వామి, స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.



యూరియా కోసం పడిగాపులు కాస్తున్న రైతులు

# యూరియా కోసం పడిగాపులు

**నవాబుపేట, ఆగస్టు 30 ప్రభాతవార్త :** మండల పరిధిలోని గ్రామాల రైతులు యూరియా కోసం రైతులు రోజుల తరబడి పడిగాపులు కాస్తున్నారు. సమయానికి యూరియా లేకపోవడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. మండల కేంద్రంలో గల సింగిల్ విండో కార్యాలయానికి శనివారం యూరియా కోసం రైతులు తరలివచ్చారు. రైతులు వంద లాదిగా తరలిరావడంతో గందరగోళ పరిస్థితి నెలకొంది. ఒక్కో రైతుకు రెండు బస్తాల చొప్పున దాదాపు 300 మంది రైతులకు 600 యూరియా బస్తాలు వ్యవసాయ అధికారులు యూరియా బస్తాలను అందించారు. క్యూలో ఉండి జిరాక్స్ కాపీలు ఇచ్చిన రైతులకు అధికారులు బస్తాలను పంపిణీ చేశారు. ఈ వర్షాకాల పంటలకు మొక్కజొన్న వరి ఇతర పంటలకు మొత్తం పంటలకు కూడా మండలంలోని దాదాపు16 వేల ఎకరాలకు దాదాపు 34 వేల బస్తాలు యూరియాను అందించామని వ్యవసాయ అధికారి కృష్ణ కిషోర్ తెలిపారు. అదనంగా 4000 బస్తాలు కూడా రైతులకు అందజేశామని రైతులకు సకాలంలో యూరియా అందించేందుకు కృషి చేస్తున్నామని శనివారం మన గ్రోమోర్ కార్యాలయంలో రైతులకు అందజేశామని తెలిపారు. ఇంకా కొంతమంది రైతులకు యూరియా అందలేదని వీలైతే సోమ, మంగళవారం లోపల మిగతా రైతులకు కూడా అందజేస్తామని తెలియజేశారు.

# 3న మూసాపేటకు ముఖ్యమంత్రి రాక

**◆ ఎస్‌జిడి ఫార్మా కంపెనీని ప్రారంభించనున్న సీఎం రేవంత్ రెడ్డి**

**◆ భద్రత ఏర్పాట్లు పరిశీలించిన ఎమ్మెల్యే జిఎంఆర్, ఎస్పీ జానకి**

**మహబూబ్‌నగర్ బ్యూరో, మూసాపేట, ఆగస్టు30 ప్రభాతవార్త :** ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి మరోసారి పాలమూరు జిల్లాకు రానున్నారు. సెప్టెంబర్ మూడున జిల్లాలోని మూసాపేటలో పర్యటించనున్నారు. సెప్టెంబర్ 3న మహబూబ్‌నగర్ జిల్లా ముసాపేట గ్రామం పరిధిలోని ఎస్‌జిడి ఫార్మా ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ 2వ యూనిట్ ప్రారంభోత్సవకార్యక్రమానికి ముఖ్యమంత్రి ఏ.రేవంత్‌రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరు కానున్నారు. సిఎం పర్యటనను దృష్టిలో ఉంచుకొని ఎస్పీ డి. జానకి పర్యటన స్థలాలను స్వయంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డితో కలిసి బందోబస్తు ఏర్పాట్లపై చర్చించారు. భద్రతా చర్యలు, ట్రాఫిక్ నిర్వహణ, ప్రజా సౌకర్యాలపై సమగ్ర ప్రణాళికను రూపొందించారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీ వెంకటేశ్వర్లు, భూత్పూర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ రామకృష్ణ, మూసపేట ఎస్సై వేణుతో పాటు ఇతర పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# రైతుల సమస్యలు తీర్చలేకపోతే సీఎం గద్దె దిగాలి

**● బహుజన్ సమాజ్ పార్టీ నారాయణపేట జిల్లా అధ్యక్షులు బొదిగెలి శ్రీనివాస్**



మాట్లాడుతున్న నారాయణపేట జిల్లా అధ్యక్షులు బొదిగెలి శ్రీనివాస్

**నారాయణపేట, ఆగస్టు 30 ప్రభాత వార్త:** రాష్ట్రంలో రైతుల సమస్యలు పరిష్కరించడం చేతకాకపోతే ముఖ్య మంత్రి రేవంత్‌రెడ్డి తక్షణమే గద్దెదిగాలని బహుజన్ సమాజ్ పార్టీ నారాయణపేట జిల్లా అధ్యక్షులు బొదిగెలి శ్రీనివాస్ డిమాండ్ చేశారు. శనివారం మరికల్ మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రైతులుయూరియా కోసం గోసలు పడుతుంటే వారికి సరఫరా చేయకపోవడమే కాకుండా పోలీసులతో దాడి చేయించడం కాంగ్రెస్ దౌర్జన్య పాలనకు నిదర్శనమన్నారు. రైతులకు యూరియా ఇవ్వలేని మీకు రాష్ట్రాన్ని పాలించే అర్హత ఎక్కడి నుంచి వస్తుందో ప్రశ్నించారు జిల్లాలో రైతులు ఇబ్బందులు పడుతుంటే స్థానిక మంత్రి ఎమ్మెల్యే నిద్రపోతున్నారా అంటూ విమర్శించారు. ప్రజల ఓట్లతో గెలిచి ప్రజా సమస్యలను విస్మరించడం సిగ్గుచేటన్నారు ప్రజాపాలన పేరుతో గ్యారంటీ లేని పాలన సాగిస్తున్న రేవంత్‌రెడ్డి ప్రభుత్వానికి రైతుల ఆగ్రహం తగులుతుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బీఎస్పీ సోషల్ మీడియా ఇన్‌చార్జ్ అశోక్, మండల నాయకులు నర్సిములు, అజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# మత్తు పదార్థాల రవాణా, విక్రయాలపై ఉక్కుపాదం

- **డ్రగ్ మాఫియాపై కఠిన చర్యలు...**
- **యువతను మత్తు బారిన పడనివ్వం**
- **జిల్లాలో మత్తు పదార్థాల నియంత్రణకు కఠిన వ్యూహం**
- **జిల్లా స్థాయి మాదక ద్రవ్యాల నిరోధక కమిటీ**

**సమావేశంలో జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్**



సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, ఆగస్టు 30 ప్రభాతవార్త:** మత్తు పదార్థాలు, మాదకద్రవ్యాల రవాణా, విక్రయం, వినియోగంపై గట్టి నిఘా ఉంచామని కలెక్టర్ స్పష్టం చేశారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని వీడియో కాన్ఫరెన్స్ సమావేశ మందిరంలో శనివారం కలెక్టర్ అధ్యక్షతన మత్తు పదార్థాల నిరోధక కమిటీ జిల్లా స్థాయి సమావేశం నిర్వహించి సంబంధిత శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు. మత్తు పదార్థాల నియంత్రణకు చేపట్టిన చర్యలపై చర్చించి, ఇకముందు అవలంభించాల్సిన చర్యలపై అధికారులకు జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ దిశానిర్దేశం చేశారు. గడిచిన రెండు మాసాలలో జిల్లాలో ఎక్సైజ్, పోలీస్ శాఖల అధ్వర్యంలో నిర్వహించిన దాడులు, పట్టుబడిన గంజాయి, అల్ప్రాజోలం ఇతర మత్తు పదార్థాలు, నమోదైన కేసుల గురించి అధికారులు వివరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ యువతను, విద్యార్థులను మత్తుకు బానిసలుగా మారుస్తున్న మాదకద్రవ్యాల రవాణా, విక్రయాలపై ఉక్కుపాదం మోపాలని సూచించారు. అవసరమైతే మాదకద్రవ్యాల విక్రేతలు, రవాణ చేసే వారిపై పీ.డీ యాక్టును ప్రయోగించేందుకు కూడా వెనుకాడబోమని హెచ్చరించారు. డ్రగ్స్ వాడకం వల్ల కలిగే దుష్పరిణామాల గురించి ప్రజలను చైతన్యపరచేందుకు విస్తృత స్థాయిలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. అన్ని పాఠశాలలు, కళాశాలల్లో ప్రహరీ క్లబ్స్, యాంటీ డ్రగ్ కమిటీలు క్రియాశీలక పాత్ర పోషించేలా చర్యలు తీసుకోవాలని విద్యాశాఖ అధికారులను ఆదేశించారు. ఈ కమిటీలను బలోపేతం చేస్తూ పూర్తి స్థాయిలో అవి పని చేసేలా చూడాలన్నారు. కొంతమంది యువకులు మత్తు పదార్థాల వంటి హానికరమైన మత్తు పానీయాల వల్ల యువకుల ఆరోగ్యాన్ని దెబ్బ తీయడంతో ఆరోగ్యంపై కూడా తీవ్ర దుష్ప్రభావం చూపుతుందని అన్నారు. పాఠశాలలు, కళాశాలలకు 100 మీటర్ల దూరంలోపు సిగరెట్లు, గుట్కాలు వంటి విక్రయాలు జరుగకుండా సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సమావేశంలో సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మరికల్ ఎస్సైపై క్రమశిక్షణ చర్యలు



రైతులతో దురుసుగా ప్రవహిస్తున్న ఎస్సై

**నారాయణ పేట, ఆగస్టు 30 ప్రభాతవార్త:** నారాయణ పేట జిల్లా మరికల్ మండలం తిలేరు గ్రామంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం వద్ద యూరియా కోసం రైతులు క్యూలో నిలబడి ఉండగా రైతులతో మరికల్ ఎస్సై రాము దురుసుగా ప్రవర్తించారని సమాచారం. ఈ ఘటనపై జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ స్పందిస్తూ సంబంధిత ఎస్సై పై క్రమశిక్షణ చర్యలు తీసుకుంటామని తెలిపారు. అలాగే యూరియా కేంద్రాల వద్ద రైతులతో సహనంగా వ్యవహరించాలని, ముందస్తు బందోబస్తు ఏర్పాటు చేయాలని జిల్లా పోలీసు అధికారులకు ఆదేశాలు జారీ చేసినట్లు ఎస్పీ పేర్కొన్నారు.

# నీటి గుంతలో పడి వ్యక్తి మృతి

**బాలానగర్, ఆగస్టు 30 ప్రభాతవార్త :** నీటి గుంతలో పడి ఓ వ్యక్తి మృతి చెందిన ఘటన బాలానగర్ మండలంలోని బోడ జానంపేట గ్రామ పంచాయతీ పరిధిలో శుక్రవారం రాత్రి జరిగింది. ఎస్సై లెనిన్ తెలిపిన వివరాల మేరకు, జడ్చర్ల మండలం కావేరమ్మపేట గ్రామానికి చెందిన ఉప్పెట ఆంజనేయులు (32) బాలానగర్ మండలంలోని బోడ జానాపేట గ్రామ శివారులో గల బిఎస్‌సిపిఎల్ క్రషర్ కంపెనీలో ప్రొక్లైన్ ఆపరేటర్‌గా పని చేస్తున్నాడు. శుక్రవారం సాయంత్రం వినాయక నిమజ్జనానికి క్రషర్ పక్కనే ఉన్న నీటి గుంత వద్దకువెళ్లి, ప్రమాదవశాత్తు నీటి గుంతలో పడి ఊపిరాడక మరణించాడు. కుటుంబ సభ్యులు ఫిర్యాదు మేరకు కేసునమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నట్లు ఎస్సై తెలిపారు.

# భూసేకరణను త్వరితగతిన పూర్తి చేయాలి

**● గద్వాల జిల్లా కలెక్టర్ బి.యం. సంతోష్**



సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ సంతోష్

**గద్వాల టౌన్ ఆగస్టు 30, ప్రభాతవార్త:** ఇరిగేషన్ ప్రాజెక్టు భూసేకరణను త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ బి.యం. సంతోష్ అధికారులను ఆదేశించారు. శనివారం కలెక్టర్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్లో పెండింగ్ ఆయకట్టు భూ సేకరణ పురోగతి పై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జవహర్ నెట్టెంపాడు లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు (కుడికాలువ) భూసేకరణ పనులను వేగవంతంగా ఎటువంటి ఆలస్యం లేకుండా సకాలంలో పూర్తి చేయాలని సూచించారు. భూసేకరణ ప్రక్రియలో భాగంగా ఇప్పటికే రైతులకు నోటీసులు అందజేయబడినందున, భూములు కోల్పోయిన రైతులకు నష్టపరిహారం కింద 99/బి, 100 ప్యాకేజీలకు అనుగుణంగా మంజూరైన చెక్కులను పూర్తిస్థాయిలో పంపిణీ చేయాలని అన్నారు. రైతులకు బకాయిలేని విధంగా మొత్తం పరిహారం చెల్లింపులు పూర్తిచేయాలని ఆదేశించారు. చెక్కులు స్వీకరించేందుకు నిరాకరించిన రైతులను ఒప్పించి, ప్రాజెక్టు ప్రాధాన్యతను వివరించి, భూసేకరణను వేగవంతం చేయడానికి రెవెన్యూ, ఇరిగేషన్ శాఖలు కృషి చేయాలని కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ సమీక్ష సమావేశంలో అదనపు కలెక్టర్ లక్ష్మీ నారాయణ, భూ సేకరణ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ శ్రీనివాసరావు, ఇరిగేషన్ ఎస్.ఈ రహీముద్దీన్, ఇరిగేషన్ శాఖ డి ఈ, ఏ ఈలు, గద్వాల తహసిల్దార్ మల్లికార్జున్, ధరూర్ తహసిల్దార్ నరేందర్, తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు బాగా చదివి ఉన్నత స్థాయికి చేరుకోవాలి

**◆ జిల్లా విద్యాధికారి ప్రవీణ్ కుమార్**

**రాజాపూర్, ఆగస్టు30 ప్రభాతవార్త:** చిన్న వయసు నుంచే విద్యార్థిని విద్యార్థులు శ్రద్ధతో చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని జిల్లా విద్యాధికారి ప్రవీణ్ కుమార్ అన్నారు. శనివారం రాజపూర్ మండలం కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో మండల స్థాయి బోధనాభ్యసన సామాగ్రి మేళా కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. అంతకుముందు విద్యార్థినిలు ప్రదర్శించిన పలు సాంస్కృతిక కార్యక్రమాలు పలువురిని అలరించాయి. మండలంలోని ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు విద్యా అభివృద్ధికి కృషి చేయాలని జిల్లా విద్యాధికారి ప్రవీణ్ కుమార్ సూచించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి సుధాకర్, రాజాపూర్ మండల కేంద్రంతో పాటు మండల పరిధిలోని వివిధ పాఠశాలలకు చెందిన ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న జిల్లా విద్యాధికారి ప్రవీణ్ కుమార్



ధర్నా చేస్తున్న విద్యార్థులు

# బస్టాండ్ ఎదుట విద్యార్థుల ధర్నా

**సమయపాలనతో బస్సులు నడిపించాలని విద్యార్థుల డిమాండ్**

**నారాయణపేట టౌన్, ఆగస్టు30 ప్రభాతవార్త:** సమయపాలనతో బస్సులు నడిపించాలని డిమాండ్ చేస్తూ శనివారం అఖిల భారతీయ విద్యార్థి పరిషత్, పెరపళ్ళ గ్రామం విద్యార్థుల ఆధ్వర్యంలో పేట బస్టాండ్ ముందు రోడ్డుపై బైఠాయించి ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా అఖిల భారత విద్యార్థి పరిషత్ నాయకులు మాట్లాడుతూ నారాయణపేట మండలం పెరపళ్ళ గ్రామానికి నెల రోజుల నుండి బస్సు సమయానికి రాక పాఠశాల, కళాశాల కు చదువుకునేందుకు వెళుతున్న విద్యార్థులకు ఇబ్బందులు తప్పడం లేదన్నారు. సమయపాలనతో బస్సు రాణి కారణంగా పాఠశాలలో కళాశాలలకు సమయానికి చేరుకోలేకపోతున్నాం అన్నారు. ఈ విషయాన్ని అధికారుల దృష్టికి తీసుకువెళ్లిన సమస్య పరిష్కారం కాలేదన్నారు. చేసేది లేక ధర్నా చేపట్టడం జరిగింది అన్నారు. ప్రతిరోజు గ్రామానికి పాఠశాల కళాశాల విద్యార్థులను దృష్టిలో ఉంచుకొని సమయానుకూలంగా బస్సు వచ్చే విధంగా చర్యలు చేపట్టాలని డిపో మేనేజర్ లావణ్యకు తెలియజేశారు. నిర్లక్ష్యం చేసే పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లాకన్వీనర్ నరేష్, నగర కార్యదర్శి సతీష్, వివేకానంద, చరణ్‌రెడ్డి, ఇంతియాజ్, కార్యకర్తలు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ఫోక్సో చట్టంపై విస్తృతంగా అవగాహన కల్పించాలి

**తెలంగాణ హైకోర్టు న్యాయమూర్తి హెచ్.ఎస్.జే అనిల్ కుమార్ జూకంటి**



నూతన కోర్టు భవన నిర్మాణానికి స్థలాన్ని పరిశీలిస్తున్న తెలంగాణ హైకోర్టు న్యాయమూర్తి

**వనపర్తి ప్రతినిధి, ఆగస్టు30 ప్రభాతవార్త:** చిన్నపిల్లల రక్షణ భవిష్యత్తు కోసం ఏర్పాటుచేసిన పోక్సో చట్టంపై విస్తృతంగా అవగాహన కల్పించాలని తెలంగాణ హైకోర్టు న్యాయమూర్తి హెచ్.ఎస్.జే అనిల్ కుమార్ జూకంటి అన్నారు. శనివారం వనపర్తి జిల్లాకు విచ్చేసిన తెలంగాణ హైకోర్టు న్యాయమూర్తి హెచ్.ఎస్.జే అనిల్ కుమార్ జూకంటికి, వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి స్థానిక ఆర్అండ్‌బి అతిథి గృహంలో సాదరంగా ఆహ్వానం పలికారు. కలెక్టర్‌తో న్యాయమూర్తి మాట్లాడుతూ చిన్నపిల్లల రక్షణ భవిష్యత్తు కోసం ఏర్పాటుచేసిన పోక్సో చట్టంపై విస్తృతంగా అవగాహన కల్పించాలని సూచించారు. అనంతరం జిల్లా కలెక్టర్, జిల్లా జడ్జితో కలిసి నాగవరం శివారులో సర్వే నెంబర్ 200లో నూతన కోర్టు భవన నిర్మాణానికి ప్రభుత్వం ద్వారా కేటాయించిన 20 ఎకరాల స్థలాన్ని పరిశీలించారు. ప్రతిపాదిత ఆత్మకూరు పెబ్బేరు బైపాస్ రోడ్డును పరిశీలించిన హైకోర్టు న్యాయమూర్తి బైపాస్ రోడ్డు అలైన్ మెంట్‌ను కొంత మార్చాల్సిందిగా జిల్లా కలెక్టర్‌కు సూచించారు. వనపర్తి జిల్లా జడ్జి యంఆర్ సునీత, అదనపు కలెక్టర్ రెవెన్యూ ఎన్. ఖీమ్యా నాయక్, సీనియర్ సివిల్ జడ్జిలు కళార్చన, రజనీ, అశ్విని, హైకోర్టు బార్ అసోసియేషన్ అధ్యక్షుడు జగన్, జిల్లా కోర్టు బార్ అసోసియేషన్ అధ్యక్షుడు కిరణ్ కుమార్, ఆర్డీఓ సుబ్రమణ్యం, రోడ్ల భవనాల ఇంజనీరు దేశ్యా నాయక్ తదితరులు హైకోర్టు న్యాయమూర్తి వెంట ఉన్నారు.



భూత్పూర్ శివాలయం వద్ద వినాయకునికి వినతిపత్రం సమర్పిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

## యూరియా ఇప్పించాలని వినాయకుడికి వినతి

**భూత్పూర్, ఆగస్టు 30, ప్రభాతవార్త :** 'గణపతి పప్పా మోరియా..కావాలయ్యా యూరియా' అంటూ బీఆర్ఎస్ నాయకులు శనివారం భూత్పూర్ పట్టణ కేంద్రంలోని శివాలయం వద్ద ఏర్పాటు చేసిన వినాయకుడికి వినతిపత్రం సమర్పించారు. అనంతరం బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు, మున్సిపల్ మాజీ చైర్మన్ సత్తూర్ బస్వరాజ్‌గౌడ్ మాట్లాడుతూ తమ ప్రభుత్వ హయాంలో మాజీ సీఎం కేసీఆర్ ముందుచూపుతో రైతులకు యూరియాను అందుబాటులో ఉంచారని పేర్కొన్నారు. తమ పాలనలో గత పదేండ్లలో రైతులు ఏనాడూ రైతులు రోడెక్కలేదని అన్నారు. ఇప్పుడున్న కాంగ్రెస్ నాయకులు బీఆర్ఎస్ నాయకులను విమర్శించడమే పనిగా పెట్టుకున్నారని అన్నారు. నీళ్లు, నిధులు, రైతుల సంక్షేమంకోసమే ఆహర్నిశలు శ్రమించారన్నారు. యూరియా లేక రైతులు విలవిల లాడుతున్నారని అన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం యూరియాను అందుబాటులో ఉంచి రైతుల సమస్యలు తీర్చాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు సత్తూర్ నారాయణగౌడ్, తూముశ్రీనివాస్‌రెడ్డి, మేకల సత్యనారాయణ, మొహ్మద్ సాధిక్, గడ్డం రాములు, గడ్డం ప్రేమ్‌కుమార్, సత్తూర్ అశోక్ గౌడ్, గడ్డం భీమస్వామి, వడ్ల బ్రహ్మయ్య, సత్తూర్ సురేష్‌గౌడ్, గొడుగు వెంకటరాజు, పులగుర్ల మల్లేష్, సత్తూర్ రాకేష్‌గౌడ్, గడ్డం డీలర్ నర్సింహ్మా, సత్తూర్ వెంకటేష్ గౌడ్, సత్తూర్ తిరుపతయ్యగౌడ్, మాల విఠల్‌దాస్ వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్లను సకలములో పూర్తి చేసుకోవాలి

### డిసిసి జిల్లా కార్యదర్శి అయూబ్ ఖాన్



**అమరచింత ఆగస్టు 30, ప్రభాతవార్త:** ఇండ్లు లేని పేదలకు రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసిన ఇందిరమ్మ ఇండ్లను లబ్ధిదారులు సకాలంలో పూర్తి చేసుకోవాలని వనపర్తి జిల్లా కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి, అయూబ్ ఖాన్ కోరారు. శనివారం అమరచింత మండలంలోని పామిరెడ్డి పల్లె గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు బిల్లులు పంపిణీ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో రాష్ట్ర ముఖ్యమంత్రి, రాష్ట్ర క్రీడల శాఖ మంత్రి, పీసీసీ రాష్ట్ర అధికార ప్రతినిధి, కేశం నాగరాజు గౌడ్ చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. ఈసందర్భంగా అయుబ్ ఖాన్ మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్రంలో 10ఏళ్ల పాలనలో ఇండ్లు లేని పేదలకు గత ప్రభుత్వం ఇవ్వలేదని కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన 20 నెలలో మక్తల్ నియోజకవర్గంలో 3500 ఇండ్లు మంజూరు చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికే దక్కిందని ఆయన అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను చూసి ఓర్వలేక ప్రతిపక్ష పార్టీలు కాంగ్రెస్ పార్టీపై అసత్య ప్రచారాలు చేస్తున్నారని ప్రజలే వారికి బుద్ధి చెప్తారని ఆయన అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో రైతులకు యూరియా కొరత కు కేంద్రంలో ఉన్న బిజెపి పార్టీ కారణమని ఆయన అన్నారు. రైతులకు ఎన్నికలలో ఇచ్చిన హామీల మేరకు ఏకకాలంలో రెండు లక్షల రుణమాఫీ చేసిన ఘనత ప్రభుత్వానిదేనని ఆయన అన్నారు. కాంగ్రెస్ పార్టీ చేస్తున్న అభివృద్ధిని చూసి వచ్చే స్థానికల్లో కాంగ్రెస్ పార్టీని ఆయన కోరారు. కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు బండి బీసీరెడ్డి, మాదారం కృష్ణ, మాజీ జెడ్పిటిసి మార్క సరోజ, మాజీ సర్పంచ్ పావని, హనుమంతునాయక్, కాంగ్రెస్ పార్టీ యూత్ నాయకుడు రాకేష్‌గౌడ్, కర్ణాకర్ పాల్గొన్నారు.

## కేసు నమోదైయితే జీవితాంతం మచ్చ

### చట్టబద్ధంగా జీవించాలి : సిఐ శ్రీనివాస్




**మహబూబ్‌నగర్, ఆగస్టు30 ప్రభాతవార్త:** ఆవేశానికి పోయి ఒక్కసారి కేసులో ఇరుక్కుంటే జీవితాంతం ఇబ్బందులు పడాల్సి వస్తుందని యువత ఆలోచనతో అడుగులు వేయాలని మహిళా పోలీస్ స్టేషన్ సిఐ శ్రీనివాస్ సూచించారు. జిల్లా ఎస్పీ డి. జానకి ఆదేశాల మేరకు మహబూబ్ నగర్ రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ఎంవిఎస్ గవర్నమెంట్ డిగ్రీ కాలేజ్ లో ప్రజా భద్రత – పోలీసు బాధ్యత" కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మహిళా పోలీస్ స్టేషన్ సిఐ శ్రీనివాస్ విద్యార్థులను ఉద్దేశించి పలు సూచనలు చేశారు. సమాజంలో శాంతి భద్రత కాపాడడంలో ప్రతి ఒక్కరి పాత్ర ముఖ్యమన్నారు. స్కూళ్లు, కాలేజీలు, పట్టణాలు, గ్రామాలు, మారుమూల ప్రాంతాల వరకు పోలీసు సేవలు అందుబాటులో ఉన్నాయని విద్యార్థులకు తెలియజేశారు. చట్టాలపై అవగాహన కలిగి ఉండడం ద్వారా నేరాల నివారణ సాధ్యమని చెప్పారు. చట్టబద్ధంగా జీవించే వారికి భయపడాల్సిన అవసరం లేదన్నారు. సమాజంలో వర్గాలుగా విడిపోయి గొడవలు పెట్టుకోవడం అభివృద్ధికి ఆటంకమని చెప్పారు. అలాంటి అసాంఘిక శక్తులను అరికట్టడంలో పోలీసులు అహర్నిశలు కృషి చేస్తున్నారని వివరించారు. కేసుల్లో ఇరుక్కుంటే భవిష్యత్తు అవకాశాలు కోల్పోతారని, ఉద్యోగాలు, పాస్‌పోర్ట్, విదేశీ అవకాశాలు దెబ్బతింటాయని స్పష్టం చేశారు. కార్యక్రమంలో విద్యార్థులు చురుకుగా పాల్గొని పలు ప్రశ్నలు అడిగి సమాధానాలు పొందారు. పోలీసులు – ప్రజలు కలిసికట్టుగా పనిచేసినప్పుడే నేర రహిత సమాజం సాధ్యమని అన్నారు.

## స్థానిక ఎన్నికల్లో 42 రిజర్వేషన్ కల్పించాలి

### బీసీ జాగృతి సేన రాష్ట్ర అధ్యక్షుడు కృష్ణ యాదవ్

**జడ్చర్ల, ఆగస్టు 30 ప్రభాతవార్త:** స్థానిక సంస్థల ఎన్నికలలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల పెంపు అంశంపై ముఖ్యమంత్రి అధ్యక్షతన పలుమార్లు మంత్రివర్గ సమావేశం జరిగినా ప్రయోజనం శూన్యమని బీసీ జాగృతి సేన రాష్ట్ర అధ్యక్షులు బూరుగుపల్లి కృష్ణ యాదవ్ అన్నారు. జడ్చర్ల పట్టణంలోని మండల విద్యా వనరుల కేంద్రం ఆవరణలో ముఖ్య నాయకుల సమావేశంలో కృష్ణ యాదవ్ మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికలలో బీసీలకు 42శాతం రిజర్వేషన్ల అమలుకై చిత్తశుద్ధితోరాష్ట్ర ప్రభుత్వం ప్రయత్నం చేయలేదని ,నెలరోజులపాటు నడిచిన పార్లమెంటు సమావేశాలలో అవకాశం ఉండి కూడా బీసీ రిజర్వేషన్లపై ప్రధాన ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ మాట్లాడకపోవడం కూడా కాంగ్రెస్ పార్టీ బీసీ వ్యతిరేకతకు నిదర్శనమని అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికలలోచట్టబద్ధతతో కూడిన 42శాతంరిజర్వేషన్లను అమలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లను పెంచకుండా ఎన్నికలకు వెళితే తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీకి రాజకీయం పతనం తప్పదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బీసీ జాగృతి సేన మండల అధ్యక్షులు గొడుగు నరసింహులు, కార్మిక విభాగ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు సురభి విజయ్ కుమార్, నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి లింగంపేటశేఖర్, బాలస్వామి, ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు గంగాపూర్ బీమ్‌రాజు, బీసీ జాగృతి సేన మండల సహాయ కార్యదర్శి చెన్నయ్య, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ గోపాల్, పట్టణ ప్రధాన కార్యదర్శి వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ కార్యకర్తలకు సన్మానం



కాంగ్రెస్ నాయకులను సన్మానిస్తున్న లబ్ధిదారురాలు

**మిడ్జిల్, ఆగస్టు30 ప్రభాతవార్త:** మిడ్జిల్ మండలం మల్లాపూర్ గ్రామం లో కప్పెర చెంద్రకళ కుటుంబం గుడిసెలో నివసించేది. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజాపాలనలో తనకు ఇందిరమ్మ ఇల్లు అవకాశం కల్పించి బేస్మెంట్ బిల్లు లక్షరూపాయలు తన బ్యాంక్ ఖాతాలో పడిందని హర్షం వ్యక్తం చేస్తూ స్థానిక కాంగ్రెస్ నాయకులను సన్మానించారు. గ్రామంలో పది సంవత్సరాల నుండి ప్రతి పక్షంలో కూడ కాంగ్రెస్ పార్టీ జెండా మోసిన టిపిసిసీ కో ఆర్డినేటర్ కొప్పుల మధుకు, గ్రామ కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షుడు చిల్వేర్ గౌడ్‌ను శాలువతో సన్మానించారు. ఈ సందర్బంగా లబ్దిదారులరు సీఎం రేవంత్ రెడ్డికి ఎమ్మెల్యే అనిరుద్‌రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో గ్రామ మహిళా సంఘం అధ్యక్షురాలుయశోద, ఉపాధ్యక్షురాలు ఎల్లమ్మ, కార్యదర్శి అలివేల, గ్రామ మాజీ మహిళా సంఘం అధ్యక్షురాలు లక్ష్మమ్మ ఉన్నారు.

### అమరచింత యూనియన్ బ్యాంకులో

# దళారుల వ్యవస్థ రద్దు చేయాలి

### అఖిలభారత ఐక్య రైతు సంఘం జిల్లా అధ్యక్షులు కె. రాజన్న



బ్యాంక్ మేనేజర్‌కు వినతి పత్రం ఇస్తున్న అఖిలభారత ఐక్య రైతు సంఘం సభ్యులు

**అమరచింత ఆగస్టు 30, ప్రభాతవార్త:** అమరచింత యూనియన్ బ్యాంకులో దళారుల వ్యవస్థ రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ అఖిలభారత ఐక్య రైతు సంఘం ఆధ్వర్యంలో యూనియన్ బ్యాంక్ ఎదుట ధర్నా నిర్వహించి యూనియన్ బ్యాంక్ మేనేజర్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా కె. రాజన్న మాట్లాడుతూ, రైతులు పంటల పెట్టు బడుల కోసం యూనియన్ బ్యాంకు లో క్రాప్ లోన్లు తీసుకున్న రైతులు వడ్డీలు కట్టి రెన్యువల్ చేయాలని అధికారులను అడిగిన యూనియన్ బ్యాంక్ అధికారులు అప్పుతో పాటు వడ్డీ కడితేనే కొత్త రుణాలు మంజూరు చేస్తామని చెప్పడం హాస్యాస్పదమని ఆయన అన్నారు. బ్యాంకు అధికారుల ఒత్తిడి వల్ల రైతులు దళారులు రైతులు తీసుకున్న అప్పుతోపాటు వడ్డీ బ్యాంకుకు చెల్లిస్తే రైతులు దళారికి 2000 రైతుల దగ్గర గళారులు వసూలు చేస్తున్నారని ఆయన అన్నారు. అలాగే అమరచింత యూనియన్ బ్యాంకులలో పైరవీకారుల వ్యవస్థ రద్దు చేయాలని అనేకమార్లు మేనేజర్లకు వినతి పత్రాలు ఇచ్చిన ఫలితం లేదని ఇప్పటికైనా యూనియన్ బ్యాంకులో రైతులను దగా చేస్తున్న దళారులను బ్యాంకులోకి అనుమతించరాదని ఆయన అన్నారు. అమరచింత యూనియన్ బ్యాంక్ మేనేజర్ మాట్లాడుతూ, అమరచింత యూనియన్ బ్యాంకులో రైతులు తీసుకున్న రుణాలను దళారులను సంప్రదించకుండా అమరచింత యూనియన్ బ్యాంక్ అధికారులను కలిసి పంటకు తీసుకున్న రుణాలకు వడ్డీ చెల్లించి రైతులు రెన్యువల్ చేసుకోవాలని ఆయన రైతులను కోరారు. ఈ కార్యక్రమంలో జి వెంకటయ్య, వాసారెడ్డి, రవి, మహీంద్రాచారి, చింతలన్న, సంజీవరెడ్డి, వెంకటేశ్వర్‌రెడ్డి, నల్లారెడ్డి, బీరాజు, సుధాకర్‌రెడ్డి, వెంకట య్య, జనార్ధన్ రెడ్డి, బాలచంద్రారెడ్డి, మల్లారెడ్డి, పాల్గొన్నారు.

## భూ నిర్వాసితులకు న్యాయం జరిగే వరకు అండగా ఉంటాం

### బిజెపి జిల్లా అధ్యక్షుడు కె. సత్యయాదవ్



భూ నిర్వాసితుల దీక్షకు మద్దతు తెలుపుతున్న బిజెపి నాయకులు

**దామరగిద్ద, ఆగస్టు 30 ప్రభాతవార్త:** కొడంగల్ నారాయణపేట ఎత్తి పోతల పతకంలో భాగంగా కానుకుర్తిలో భూములు కోల్పోతున్న భూ నిర్వాసితుల రిలే నిరాహార దీక్షలు 24వ రోజుకు చేరుకున్న సందర్బంగా దీక్షకు మద్దతుగా గ్రామ భూనిర్వాసితుల సంఘం సభ్యులు, నారాయణపేట బీజేపీ జిల్లా అధ్యక్షులు సత్యయాదవ్, బీజేపీ రాష్ట్ర నాయకులు నాగురావు నామాజీ, గ్రామ ప్రజాప్రతినిధులు, గ్రామ రైతుల దీక్షకు మద్దతుగా సంఘీభావం తెలపడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కానుకుర్తి భూములు కోల్పోతున్న భూనిర్వాసితులకు న్యాయమైన పరిహారం ఇప్పించే వరకు పూర్తిగా అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. బలవంతపు భూసేకరణ వెంటనే ఆపాలి రైతులకు న్యాయమైన పరిహారంతో పాటు కుటుంబంలో ఒకరికి ఉద్యోగ అవకాశం వెంటనే ప్రకటించాలని బిజెపి రాష్ట్ర నాయకులు నామాజీ డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో బిజెపి దామరగిద్ద మండల అధ్యక్షుడు సంజీవ్ గౌడ్, బిజెపి సీనియర్ నాయకులు రఘురామయ్యగౌడ్, సత్తి సత్యనారాయణ భూ నిర్వాసితుల నాయకులు భీమ్ రెడ్డి, బసిరెడ్డి, వెంకటరెడ్డి, నల్లవినోళ్ల వెంకటప్ప, గట్టానోళ్ల ఉశేనప్ప, నర్సోళ్ల గోవిందు, శీలంప్రభాకర్ రెడ్డి, మోనాపురం బస్వారాజ్, మోనాపురం శ్రావణ్, పేరాపొల్లనర్సప్ప, కమ్మరి వెంకటేష్, కొనింటి మొగులప్ప, గిడ్డే అనంతరెడ్డి, సిర్ర అంకిత్, రాయపోల్లా శ్రీనివాస్ క్యాతి రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## ఓటరు జాబితాపై అభ్యంతరాలు తెలపండి

### ఆత్మకూర్ ఎంపీడీవో శ్రీపాద



అఖిలపక్ష పార్టీ సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీడీవో శ్రీ పాద

**ఆత్మకూర్ ఆగస్టు 30, ప్రభాతవార్త:** రాష్ట్రవ్యాప్తంగా త్వరలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికలకు సంబంధించి ఆత్మకూరు మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన అఖిలపక్ష పార్టీల నాయకులు ఓటర్ల జాబితా పై అభ్యంతరాలు ఉంటే తక్షణమే తమకు లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేయాలని ఆత్మకూరు ఎంపీడీవో శ్రీపాద విజ్ఞప్తి చేశారు. శనివారం రోజు ఆత్మకూరు పట్టణంలోని ఎంపీడీవో కార్యాలయంలో జరిగిన ఓటరు జాబితా పై అఖిలపక్ష పార్టీల సమావేశం నిర్వహించారు ఈ సమావేశానికి టిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు రవికుమార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నల్లగొండ శ్రీనివాసులు బిజెపి మండల పార్టీ అధ్యక్షులు అశోక్ భూపాల్ యాదవ్ సిపిఐ మండల కార్యదర్శి లక్ష్మీనారాయణ తదితరులు సమావేశానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ త్వరలోనే స్థానిక సంస్థ ఎన్నికలకు ప్రభుత్వం నోటిఫికేషన్ విడుదల చేయనున్న సందర్భాన్ని పురస్కరించుకొని అఖిలపక్ష పార్టీల నాయకులు అభ్యంతరాలను తెలపాలని అంతేకాకుండా గ్రామస్థాయిలో ప్రశాంతంగా ఓటింగ్ జరిపేందుకు అన్ని పార్టీల నాయకులు ప్రజాప్రతినిధులు సహకరించాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఆయన విజ్ఞప్తి చేశారు. ఇప్పటికే మండలంలోని 14 గ్రామపంచాయతీల పరిధిలో ఓటర్ల జాబితాను పంచాయతీ సెక్రటరీల ద్వారా ఆయా గ్రామపంచాయతీ కార్యాలయాలలో అందుబాటులో ఉంచామని ఆయన తెలిపారు. మరో మారు వచ్చేనెల రెండవ తేదీన అఖిలపక్ష పార్టీల సమావేశం నిర్వహించనున్నట్లుగా అంతలోపుగా అభ్యంతరాలు తెలపాలని ఎంపీడీవో తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు ఎంపీ ఓ శ్రీరాంరెడ్డి పాల్గొన్నారు.

## గ్రామాలలో ప్రభుత్వ పథకాలపై ప్రజలు సంతృప్తి

### 6 గ్రామాలలో సుడిగాలి పర్యటన చేసిన కాంగ్రెస్ పార్టీ నాయకుల బృందం



ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులతో కాంగ్రెస్ పార్టీ నాయకులు

**ఇటిక్యాల ఆగస్టు30, ప్రభాతవార్త:** కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి 18 నెలల కాలంలోనే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాలనలో ప్రజలకు సంక్షేమ పథకాలుఅందిస్తుండగా ప్రజలు సంతృప్తిగా ఉన్నారని, కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు వెంకటేష్ యాదవ్. సీనియర్ నాయకులు లక్ష్మీనారాయణరెడ్డి జోగులరవి శ్యాంసుందర్రావు అన్నారు. ఏఐసీసీ కార్యదర్శి అల్లంపూర్ మాజీ ఎమ్మెల్యే సంపత్ కుమార్ ఆదేశాల మేరకుశనివారం మండల పార్టీ అధ్యక్షులు వెంకటేష్ యాదవ్ ఆధ్వర్యంలో ఎర్రవల్లి మండలంలోని జింకలపల్లి. కోదండపురం. వేముల. తిమ్మాపురం. వల్లూరు. బట్లదిన్నె. గ్రామాలలో కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకుల బృందం సుడిగాలి పర్యటన చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ ప్రభుత్వంలో ప్రజలకు అందిస్తున్న సంక్షేమ పథకాలు 5 లక్షల రూపాయలతో నిర్మిస్తున్న ఇందిరమ్మ ఇండ్లు. కొత్త రేషన్ కార్డుల పంపిణీ. రైతు భరోసా. మహిళలకు ఉచిత బస్సు. వరి రైతులకు 500 రూపాయల బోనస్ 2 లక్షల రైతు రుణమాఫీ ఒంటి సంక్షేమ పథకాలుగ్రామాలలో అర్హులైన వారందరికీ ప్రభుత్వం అందిస్తుండగా లబ్ధిదారులతో కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు అడిగి తెలుసుకుంటుండగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాలనలో సంక్షేమ పథకాలు మాకు అందుతున్నాయని పథకాలు రావడం పట్ల మేము సంతోషంగా ఉన్నామని లబ్ధిదారులు కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులకు వివరిస్తున్నట్లు కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు తెలిపారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ.. గత పది సంవత్సరాలలో బి ఆర్.ఎస్ పార్టీ ప్రభుత్వం పేద ప్రజలకు సంక్షేమ పథకాలు అందించకుండా నియంత పాలన కొనసాగించారని 18 నెలల కాంగ్రెస్ ప్రభుత్వం లో ప్రజల స్పందిస్తున్న సంక్షేమ పథకాల వల్ల పేద ప్రజల జీవన ప్రమాణాలు పెరుగుతున్నాయని కాంగ్రెస్ పార్టీ నాయకులు వివరించారు. రానున్న స్థానిక సంస్థలు ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను ప్రజలు గెలిపించేందుకు సిద్ధంగా ఉన్నారని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వెంకటేష్ యాదవ్. సీనియర్ నాయకులు లక్ష్మీనారాయణ రెడ్డి. జోగుల రవి. శ్యాంసుందర్రావు తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ డైరెక్టర్ రుక్మానందరెడ్డి. నర్సి రెడ్డి. నరసింహులు యాదవ్. రాజు. ఆదాం ఆయా గ్రామాల కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు. సంక్షేమ పథకాల లబ్ధిదారులు పాల్గొన్నారు.

## రిటైర్డ్ ఎంపీడీఓను సన్మానించిన ఎమ్మెల్యే జీఎంఆర్



ఎంపీడీఓ ప్రభాకర్‌చారిని గజమాలతో సత్కరిస్తున్న ఎమ్మెల్యే జీఎంఆర్

**భూత్పూర్, ఆగస్టు 30, ప్రభాతవార్త:** భూత్పూర్ మండల పరిషత్ అభివృద్ధి అధికారి(ఎంపీడీఓ)గా పనిచేస్తూ శనివారం పదవీ విరమణ పొందిన ప్రభాకర్ చారిని దేవరకద్రఎమ్మెల్యే గనినోళ్ల మధుసూధన్‌రెడ్డి(జీఎంఆర్)శాలువ, గజమాలతో ఘనంగా సత్కరించారు. ఎంపీడీఓ ప్రభాకర్‌చారి పదవీ విరమణ సన్మాన కార్యక్రమం శనివారం భూత్పూర్ పట్టణ కేంద్రంలోని కేఎంఆర్ ఫంక్షన్ హాల్‌లో జరిగింది. ఈ కార్యక్ర మానికి ఎమ్మెల్యేజీఎంఆర్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జీఎంఆర్ మాట్లాడుతూ ఎంపీడీఓగా ప్రభాకర్‌చారి మండలంలో విశిష్టసేవలందించారని పేర్కొన్నారు. సర్పంచులు, ఎంపీటీసీలు లేకున్నా అన్ని తానై మండలంలో అభివృద్ధి పనులు చేపట్టార న్నారు. ప్రభాకర్‌చారి ఎంపీడీ ఓగా పదవీ విరమణ పొందినా, తన సేవల్ని కొనసాగించాలని ఎమ్మెల్యే జీఎంఆర్ సూచించారు. తన మంచి తనంతో అందరిని కలుపుగోరు తనంగాకలిసి పనిచేశారన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కేసిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ నిరాడంబరత, నిగర్వీగా ప్రభాకర్‌చారి అందిరితో మర్యాదగా మసలుకుంటూ మంచి పేరు తెచ్చుకున్నారని అన్నారు. ప్రభాకర్‌చారి సేవల్ని ఎన్నడూ మరువలేమని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిపి కదిరేశేఖర్‌రెడ్డి, డీఆర్‌డీఏ పీడీ వెంకట్‌రెడ్డి, ఎంఈఓ ఉషారాణి, భూత్పూర్ స్కూల్ కాంప్లెక్స్ హెచ్ఎం ఆనందమ్మతో పాటు కాంగ్రెస్ నాయకులు రేకులపాటి భూపతిరెడ్డి, హరియా నాయక్, బోరింగ్ నర్సిం హులు, గడ్డంఎల్లప్ప, గడ్డం యాదయ్యలతో పాటు వివిధ పాఠశాలల హెచ్ఎంలు, ఉపాధ్యాయులు, మండల పరిషత్ అధికారులు, ఉద్యోగులు, సిబ్బంది పాల్గొన్నారు.

## గ్రామ పంచాయతీల్లో ఓటర్ల ముసాయిదా జాబితా



ప్రతినిధులతో మాట్లాడుతున్న ఎంపీడీఓ మోహన్ లాల్

**ఉప్పునుంతల, ఆగస్టు30 ప్రభాతవార్త:** మండలంలో అన్ని గ్రామ పంచాయతీల్లో ఓటర్ల ముసాయిదా జాబితాను ప్రదర్శిం చామని, ఓటర్ల ముసాయిదా జాబితాలో ఏమైనా అభ్యంతరాలు ఉన్నట్లయితే తెలియజేయాలని ఎంపీడీఓ మోహన్ లాల్ అన్నారు. శనివారం మండల పరిషత్ కార్యాలయంలో గ్రామ పంచాయతీ ఓటర్ల జాబితా, పోలింగ్ కేంద్రాల జాబితాపై రాజకీయ పార్టీల ప్రతినిధులతో శుక్రవారం సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఎంపిడిఓ మోహన్‌లాల్ మాట్లాడుతూ రాష్ట్ర ఎన్నికల కమిషన్, జిల్లాకలెక్టర్ ఆదేశాల మేరకు గ్రామ పంచాయ తీల ఓటర్ల జాబితా, పోలింగ్ కేంద్రాల జాబితాను అప్డేట్ చేయడం జరుగుతుందని వివరించారు. చివరగా సెప్టెంబర్ 2 న గ్రామ పంచాయతీల ఓటర్ల జాబితా , పోలింగ్ కేంద్రాల ముసా యిదా ను విడుదల చేయనున్నట్లు రాజకీయ పార్టీల ప్రతినిధు లకు ఎంపిడిఓ మోహన్‌లాల్ వివరించారు. ఈ సమావేశంలో ఎంపిడిఓ మోహన్‌లాల్‌తో పాటు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కట్ట అనంతరెడ్డి, బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు కొత్త రవీందర్‌రావు, టిడిపి నుంచి మాజీసర్పంచ్ కాశన్న, సిపిఎంనాయకులు చింతలనాగరాజు, డిఎస్పీశ్రీధర్ పాల్గొన్నారు.



అన్నదానం కార్యక్రమంలో కౌన్సిలర్ కోట్ల ప్రశాంత్ రెడ్డి, జెడ్పి వైస్ చైర్మన్ కోడుగల్ యాదయ్య

## స్మార్ట్ వండర్ పాఠశాలలో అన్నదానం

**జడ్చర్ల, ఆగస్టు30 ప్రభాతవార్త:** జడ్చర్లలోని 24వ వార్డు పరిధిలోని సందర్బంగా స్మార్ట్ వండర్ స్కూల్ యాజమాన్యం పాంశాలలో అన్నదానం కార్యక్రమం ఏర్పాటు చేశారు. అన్నదాన కార్యక్రమాన్ని కౌన్సిలర్ కోట్ల ప్రశాంత్ రెడ్డి, జెడ్పి వైస్ చైర్మన్ కోడుగల్ యాదయ్య ప్రారంభించారు. కార్యక్రమంలో స్కూల్ కరస్పాండెంట్ సుధాకర్, కాలనీవాసులు పాల్గొన్నారు.

## హీరో బాలకృష్ణకు వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్ స్థానం

### పెబ్బేరులో బాలకృష్ణ అభిమానుల సంబరాలు



**పెబ్బేరు, ఆగస్టు30 ప్రభాతవార్త:** పెబ్బేర్ పట్టణంలో శనివారం రోజు స్థానిక సినిమా థియేటర్ నందు బాలకృష్ణ అభిమానులు సంబరాలు నందమూరి బాలకృష్ణ పట్టణ అభిమాన సంఘం ఆధ్వర్యంలో నిర్వహించారు. వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్ యందు స్థానం కల్పించినందున, పట్టణంలోని శ్రీలక్ష్మి వెంకటేశ్వర థియేటర్ నందు బాలకృష్ణ అభిమానుల సమక్షంలో కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి పట్టణ బాలకృష్ణ అభిమాన సంఘం అధ్యక్షులు కాటమోని రాఘవేందర్ గౌడ్ మాట్లాడుతూ నందమూరి బాలకృష్ణ హీరోగా 50 ఏళ్లకు పైగా సినిమాలలో నటిస్తున్నందున ఆయనకు అరుదైన గౌరవం అద్వైనాగుర్తింపు లభించింది, వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో బాలయ్య పేరు చేర్చారని ఆయన అన్నారు. గోల్డ్ ఎడిషన్ లో ఆయన పేరును యూకే సంస్థ చేర్చింది. భారత చలనచిత్ర చరిత్రలో అవార్డుకు ఎంపికైన తొలి నటుడుగా రికార్డు క్రియేట్ చేశారు. 1974లో తాతమ్మకల చిత్రం ద్వారా ఆయన వెండితెరకు పరిచయం అయ్యారు అని ఆయన తెలిపారు. ఈ దేశంలో ఏడాది బాలకృష్ణకు భారత ప్రభుత్వంఇచ్చే దేశంలోనే అత్యున్నత మూడో పురస్కారం పద్మభూషణ్ అవార్డుతో సత్కరించిన విషయం తెలిసింది. ఈ కార్యక్రమంలో బాలకృష్ణ అభిమాన సంఘం నాయకులు సితార వెంకటేశ్వర్లు, శ్రీహరి టైలర్ తిరుమలేష్, నాగరాజు, శ్రీరామ్ ఆర్ట్స్, పాతపల్లి రవీందర్ నాయుడు, కాటమోని వెంకటయ్య గౌడ్, చాపల అరవింద్ ,ఎన్.బి.కె నేశ సత్యనారాయణ, డ్రైవర్ బలరాం, ఎన్.బాలకృష్ణ పాల్గొన్నారు.

## పెబ్బేరు చెంచువాడ పాఠశాల టీచర్ల కొరతపై స్పందించిన ఎమ్మెల్యే

### చెంచువాడ పాఠశాలకు డిప్యూటేషన్‌పై ఇద్దరు టీచర్లు రాక



ఎమ్మెల్యే మేఘా రెడ్డికి ధన్యవాదాలు తెలిపిన విద్యార్థులు

**పెబ్బేరు, ఆగస్టు30 ప్రభాతవార్త:** పెబ్బేరు మున్సిపాలిటీ పరిధిలో చెంచువాడ ఉన్న మండల ప్రాథమిక పాఠశాలలో గతంలో 40 మంది విద్యార్థులు ఉన్న ఈ పాఠశాలకు ఇద్దరు టీచర్లు ఉన్నారు. ప్రస్తుతం 93 మంది విద్యార్థులు ఉండడంతో టీచర్లు కావాలనిపాఠశాల ఉపాధ్యాయుడు చిన్న రాములు, వనపర్తి జిల్లా బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అక్కి శ్రీనివాస్ గౌడ్ దృష్టికి తీసుకుపోగా స్థానిక ఎమ్మెల్యే మెఘా రెడ్డి దృష్టికి పోగా తక్షణ మే ఎంఈఓజయరామ్‌తో మాట్లాడి డిప్యూటేషన్‌పై శనివారం ఇద్దరు టీచర్లను నియమించారు. పాఠశాలకు కావలసిన అదనపు గదులు త్వరలోనే పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. శనివారం కాంగ్రెస్ నాయకులు పాఠశాలను సందర్శించి మాట్లాడుతూ చెంచువాడ పాఠశాలగురించి చెప్పినవెంటనే స్పందించిన ఎమ్మెల్యేకి, ఎంఈఓ జయరాములుకి, కాంగ్రెస్‌నాయకులు ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఈ స్కూల్ టీచర్ చిన్న రాములు, జిల్లా బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు అక్కి శ్రీనివాసులు గౌడ్, వర్కింగ్ ప్రెసిడెంట్ వెంకటసాగర్, మాజీసర్పంచ్ సురేందం గౌడ్, మార్కెట్ డైరెక్టర్ మోతే రాములు, రామన్ గౌడ్, రణధీర్ రెడ్డి, డైరెక్టర్ రాములు, శివ సాయి, 4 వార్డ్ యువనాయకుడు శివకుమార్, రజాక్ నరసింహ, కటికల వినోదు, మిర్చి వెంకటేశు పాల్గొన్నారు.

## పదవి విరమణ ఉద్యోగికి సహజం

### వనపర్తి జిల్లా విద్యాధికారి అబ్దుల్ ఘని



పదవి విరమణ పొందిన ఉపాధ్యాయుని సన్మానించిన జిల్లా విద్యాధికారి

**పెబ్బేరు, ఆగస్టు 30 ప్రభాతవార్త :** పెబ్బేరు మండలం పాతపల్లి గ్రామంలో యుపిఎస్ పాఠశాలలో ప్రధానోపాధ్యాయులుగా విధులు నిర్వహిస్తూ పదవి విరమణ పొందిన సురేష్ గుప్తని వనపర్తి జిల్లా విద్యాధికారి అబ్దుల్ ఘని ఘనంగా సన్మానించడం జరిగింది. ప్రతి ఉద్యోగికి పదవీ విరమణ సహజమని సురేష్ గుప్తా విధులు అంకితభావంతో నిర్వహించారని, ఉపాధ్యాయులందరూ సురేష్ గుప్తా ని ఆదర్శంగా తీసుకొని, అతడి పదవి విరమణ అనంతరం ఆయురారోగ్యాలతో ఉండాలని అన్నారు. కార్యక్రమంలో పెబ్బేరుమండల విద్యాధికారి ఎస్ జయ రాములు, వనపర్తిమండల విద్యాధికారి మద్దిలేటి, గుమ్మడం కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు నరసింహారావు, పాఠశాల ఉపాధ్యాయులు లక్ష్మయ్య, పిఆర్టియుటీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు మహేష్, రాష్ట్ర కార్యదర్శి దయానంద్, పెబ్బేరుమండల అధ్యక్షులుచిన్న రాములు, పెబ్బేరు మండల అసోసియేట్ అధ్యక్షులు రవి కుమార్, ఉపాధ్యాయులు పాషా ,శ్రీనివాసులు పాల్గొన్నారు.

## అంగన్వాడి స్కూల్‌కు ఫ్యాన్ల వితరణ

**నవాబుపేట, ఆగస్టు30 ప్రభాతవార్త:** తన గ్రామంలో అంగన్వాడి విద్యార్థి విద్యార్థులకు గదులలో ఉక్కపోతకు గురవుతున్న విషయం తెలుసుకున్న మండల పరిధిలోని ఇప్పటూరు గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ రవికిరణ్ అంగన్‌వాడి కేంద్రానికి మూడు ఫ్యాన్లను తన తనవంతుగా అంగన్వాడి టీచర్, గ్రామ ప్రజాప్రతినిధుల సమక్షంలో ఫ్యాన్లు అందజేశారు. విద్యార్థులు అంగన్వాడి టీచర్ గ్రామస్తులు మాజీ సర్పంచ్ రవి గ్రామ అభివృద్ధిలో ఇలాంటి కార్యక్రమాలు చేయడంలో ముందు ఉంటాడని అతనికి కృతజ్ఞతలు తెలియజేశారు.

# ఈ రోడ్డు ఆర్అండ్‌బిదా.. రైల్వే దా..?

- గుంతల మయంగా కౌకుంట్ల పుట్టపల్లి రోడ్డు
- తాత్కాలికంగా రోడ్డు మరమ్మతులు
- ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపిన గ్రామస్తులు



రోడ్డుపై తాత్కాలిక మరమ్మతులు చేస్తున్న దృశ్యం

**దేవరకద్ర,ఆగస్టు 30 ప్రభాతవార్త:** కౌకుంట్ల మెయిన్ రోడ్ నుండి పుట్టపల్లి రైల్వే గేట్ మీదుగా వెళ్లే రోడ్డు కొన్ని సంవత్సరాల నుండి రోడ్డు పూర్తిగా గుంతల మాయమైందని కాంగ్రెస్ నాయకులు అరవింద్ కుమార్‌రెడ్డి,రాఘవేందర్‌రెడ్డి, కిషన్‌రావు అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పుట్ట పల్లి రోడ్డు అటు ఆర్అండ్‌బి అధికారులను అడిగిన, ఇటు రైల్వే అధికారులను అడిగిన మాకు దీంతోసంబంధం లేనట్లు వ్యవహరిస్తున్నారు. పది సంవత్సరాలుగా రోడ్డు మరమ్మత్తు దశలోనే ఉండడంతో వాహన దారులు ప్రమాదాల బారిన పడుతున్నారు. గత పది సంవత్సరాల కిందట కౌకుంట్ల రోడ్డు ప్రక్కన ఒక ప్రైవేట్ గోదాం కంపెనీ ఏర్పాటు చేయడం వల్ల రైల్వే అధికారులు రైల్వే గేట్ ను మూసివేశారు. రైల్వే గేట్ ముయ్యడం వల్ల రోడ్డును అక్కడినుండి రెండు కిలోమీటర్ల దూరంలో ఉన్న పుట్టపల్లి రైల్వే గేటు వరకు రోడ్డును మళ్ళించారు. అప్పటినుండి గోదాం కు పరిమితికి మించిన వాహనాలు రావడం వల్ల రోడ్డు పూర్తిగా దెబ్బతిన్నది. రోడ్డు మరమ్మతులు చేయండి అని ఆర్అండ్‌బి అధికారూలను అడిగితే రైల్వే అధికారులు మాకు రోడ్డు ను కేటాయిస్తే శ్వాసత నిర్మాణం చేస్తామని ఆర్అండ్‌బి అధికారులు అంటున్నారు. ఈ రోడ్డు వెంబడి 30,40, గ్రామాల ప్రజలు నిరంతరం ప్రయాణం చేస్తుంటారు. చిన్నపాటి వర్షం కురిసిన ఆ గుంతల్లో నీళ్ల నిలవడంతోవాహనదారులు ప్రమాదాల బారిన పడుతున్నారు. ఈ సందర్భంగా దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లగా ఆయన సానుకూలంగా స్పందించి, టిపిసిసి ఆర్గనైజింగ్ సెక్రెటరీ అరవింద్ కుమార్ రెడ్డి, మండల అధ్యక్షులు రాఘవేందర్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి కిషన్ రావు ఆధ్వర్యంలో శనివారం పుట్టపల్లి రోడ్డును తాత్కాలిక మరమ్మతులు చేయించారు. పుట్ట పల్లి, కౌకుంట్ల,గ్రామాల తరఫున దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డికి, కాంగ్రెస్ నాయకులకు, ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఓబీసీ అధ్యక్షులు ఆంజనేయులు, యువజన అధ్యక్షులు నరేష్, శ్రీనివాస్‌రెడ్డి, కొండన్న, పుట్టపల్లి చెన్నకేశవులు,కొండన్న, నరేందర్, నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ ఓటర్లను తొలగించాలి

**-ఎంపీడీవోకు వినతి పత్రం అందించిన బిఆర్ఎస్ నాయకులు**



వినతి పత్రం అందజేస్తున్న దృశ్యం

**వంగూరు, ఆగస్టు 30 ప్రభాతవార్త:** గత కొన్ని సంవత్సరాలుగా కొనసాగుతున్న అక్రమ ఓటర్ల జాబితాను తొలగించాలని పలుమార్లు మండల, జిల్లా ఉన్నతాధికారులకు దరఖాస్తు చేసినప్పటికీ ఫలితం దక్కలేదని బిఆర్ఎస్ నాయకులు పేర్కొన్నారు. శనివారం వంగూరు మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీఓ బ్రహ్మచారికి బిఆర్ఎస్ నాయకుల ఆధ్వర్యంలో వంగూరు మండలంలోని తిరుమలగిరి గ్రామంలో అక్రమ ఓటర్ జాబితాను తొలగించాలని వినతి పత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామానికి చెందిన మహిళలు వివాహమై అత్తగారింటికి వెళ్లిన కూడా తిరుమలగిరి గ్రామంలో ఓటు హక్కును కలిగి ఉన్నారని, అదేవిధంగా అత్తగారు ఊర్లో కూడా ఓటు హక్కును వినియోగించుకుంటూ రెండు చోట్ల ఓట్లు వినియోగించుకుంటున్నారని సంబంధిత అధికారులకు పూర్తి సమాచారంతో నివేదికను అందించిన తొలగించడం లేదని పేర్కొన్నారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికలలోనైనా ఇరు ప్రాంతాలలో ఓటు హక్కు కలిగిన ఓటర్ల జాబితానుతొలగించి, ఒకే చోట ఓటు హక్కు కలిగేలా చూడాలని ఎంపీడీఓకు విన్నవించారు. పలుచోట్ల ఓటు హక్కు కలిగి ఉండడంతో వారికి అనుకూలమైన అభ్యర్థులకు రెండు చోట్ల ఓట్లు వేయడంతో ఇతర పార్టీ అభ్యర్థులకు అన్యాయం జరుగుతుందన్నారు. ఈ విషయాన్ని అధికారులు గమనించి ఎన్నికల బరిలో ఉన్న అభ్యర్థులు అందరు సమానమేనని, ఎలాంటి అవకతవకలు జరగకుండా చూడాల్సిన బాధ్యత అధికారులకు ఉందని వారు పేర్కొన్నారు. వినతి పత్రం అందించిన వారిలో బిఆర్ఎస్ నాయకులు మంద రాజేందర్ రెడ్డి, ఎల్లాగౌడ్, కదారి రవి యాదవ్, అంజి, పూర్ణచందర్, శ్రీను, శివ, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## సెప్టెంబర్ 2న తుది ఓటర్ జాబితా ముసాయిదా విడుదల

**ఇటిక్యాల ఆగస్టు 30, ప్రభాతవార్త;** రాష్ట్ర ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు ఈనెల 28వ తేదీన గ్రామపంచాయతీలలో ఓటర్ జాబితా ముసాయిదా విడుదల చేసినట్లు అందులో ఏవైనా అభ్యంతరాలు ఉంటే సంబంధిత అధికారులకు తెలుపాలని అదేవిధంగా అభ్యంతరాలు అనంతరం జాబితాను ఎన్నికల కమిషన్ సెప్టెంబర్ 2 వ తేదీన విడుదల చేస్తున్నట్లు ఇటిక్యాల ఎర్రవల్లి మండలాల ఎంపీడీవోలు మహమ్మద్ అజార్ మొహియుద్దీన్. అబ్దుల్ సయ్యద్ ఖాన్. సూపరిండెంట్ జయరాములు రాజకీయపార్టీల ప్రతినిధులకు వివరించారు. శనివారం మండల పరిషత్ కార్యాలయంలో ఉమ్మడి మండలానికి చెందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో ఎన్నికల కమిషన్ ఆదేశాలు మరియు జిల్లా కలెక్టర్ ఆదేశాల కాంగ్రెస్. బిజెపి. బీఎస్పీ. సిపిఐ. రాజకీయ పార్టీల ప్రతినిధులతో ఎంపీడీవోలు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాజకీయ పార్టీల ప్రతినిధులు స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు ప్రభుత్వం సిద్ధమవుతుండగా గ్రామాలలో ఓటరు జాబితాలో కుటుంబ సభ్యులు ఒకే ఇంట్లో అలాగే ఒకే వార్డులో లేనివి ఎన్నో ఉన్నాయన్నారు. అలాగే చనిపోయిన వారి ఓటర్ జాబితాలో పేర్లను తొలగించడం లేదని అధికారుల దృష్టికి తెచ్చారు. కాంగ్రెస్ పార్టీకి చెందిన రామచంద్రారెడ్డి మాట్లాడుతూ.. గ్రామాలలో నివసించకుండా ఉన్నవారు ఓట్లు కూడా జాబితాలో అలాగే ఉంటున్నాయని గ్రామానికి చెందినవారు ఇతర ప్రాంతాలలో నివసిస్తుండగా అలాంటి వారిని గుర్తించి ఓటర్ జాబితాలో పేర్లు తొలగించేలా ఎన్నికల కమిషన్ చర్యలు చేపటాల్సిన అవసరం ఉందన్నారు. అంతేకాక ఓటర్ జాబితాలపై పార్టీల ప్రతినిధులు వారి కున్న సందేహాలను ఎంపీడీవోల దృష్టికి తీసుకొచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు రామచంద్రారెడ్డి.శాంతన్న. బిజెపి పార్టీ నుండి ఇటిక్యాల. ఎర్రవల్లి మండలాల అధ్యక్షులు అబ్దుల్లా. జగదీశ్ రెడ్డి. బిఎస్పీ పార్టీ జిల్లా అధ్యక్షులు రాంబాబు. సిపిఐ మండల కార్యదర్శి ఆశన్న పాల్గొనగా బి ఆర్ఎస్ పార్టీ నుండి పార్టీ ప్రతినిధులు పాల్గొనలేదు.

## నానో యూరియా వాడకంపై అవగాహన

**దామరగిద్ద, ఆగస్టు 30 ప్రభాతవార్త:** శనివారం దామరగిద్ద మండల కేంద్రంలో నానో యూరియా వాడకంపై జిల్లా వ్యవసాయ శాఖ అధికారి జాన్ సుధాకర్ క్షేత్రస్థాయిలో రైతులకు నానో యూరియా పైన అవగాహన కల్పించారు. ఇందులో భాగంగా సాగు చేస్తున్న ప్రతి పంటపై నానో యూరియా వాడకం వల్ల కలిగే ప్రయోజనాల గురించి రైతులకు వివరించారు. నత్రజని వినియోగ సామర్థంను గణనీయంగా పెంచుతుంది. మొక్కల పెరుగుదల, అధిక దిగుబడి, పంట నాణ్యతను మెరుగుపరుస్తుంది, నేల, నీటి ఆరోగ్యాన్ని కాపాడుతుంది. సాధారణ యూరియాపై ఆధారాన్ని తగ్గించి, రైతుకు వ్యయాన్ని తగ్గిస్తుంది. పర్యావరణహితం – నత్రజని లీచింగ్ తగ్గి మట్టి , నీటి కాలుష్యం తగ్గుతుంది.ప్రధాన పంట దశల్లో వాడితే మెరుగైన ఫలితాలు అందుతాయి1 లీటర్ నీటికి 3 నుంచి మిల్లీ లీటర్లు స్ప్రే చేయాలి. పంటకాలంలో 2 సార్లు ఉపయోగించడం ఉత్తమం.అనుకూల పంటలు వరి, పత్తి, మక్కజొన్న, కూరగాయలు, పప్పుదినుసులు, నూనె గింజల పంటలు 500 మిల్లీ బాటిల్ రూపంలో అందుబాటులో ఉంది ఇది ఒక యూరియా బస్తాకు సమానం,ఒక ఎకరానికి సరిపోతుంది.వ్యవసాయ రంగం నుండి వచ్చే హరిత గృహ వాయువుల ఉద్గారాలు తగ్గించడంలో సహాయపడుతుందని వివరించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి మణిచందర్, బాలాజీ ప్రసాద్ వ్యవసాయ విస్తరణ అధికారులు అజయ్, నరేష్, మండల రైతులు పాల్గొన్నారు.




# తెగిన రోడ్లను పట్టించుకోరా?

- భారీ వర్షాలకు దెబ్బతిన్న రహదారులు
- రోజులు గడుస్తున్నా మరమ్మత్తుకు నోచుకోని వైనం
- అధ్వానంగా మారిన రాయికోడ్ కాట్రేవుపల్లి రోడ్డు
- పట్టించుకోని ప్రజాప్రతినిధులు,అధికారులు



గుంతల మయంగా మారిన రాయికోడు కాట్రేవుపల్లి రోడ్డు



రోడ్డు తెగడంతో ఇబ్బంది పడుతూ వెళుతున్న బైకు, ట్రాక్టర్

**నర్వ, ఆగస్టు 30 ప్రభాతవార్త :** ప్రభుత్వాలు,పాలకులు మారినా గ్రామాల స్థితిగతులు మారడం లేదు.ఒక గ్రామం అభివృద్ధి చెందాలంటే ప్రధానంగా ఆగ్రామానికి రోడ్డు సౌకర్యం బాగుండాలి.కాని నేటికీ మారుమూల గ్రామాలకు రోడ్డు నిర్మాణం కలగానే మిగిలి పోయింది. ఫలితంగా మండలంలోని రాజుపల్లి, లక్కర్ దొడ్డి,కొత్తపల్లి సీపూర్,రాయికోడ్ నుండి మక్తల్ నియోజకవర్గ కేంద్రానికి వెళ్లే రహదారులు వర్షానికి దెబ్బతిన్నాయి. రాయికోడు గ్రామ కొత్తచెరువు అలుగు పారడంతో రాయికోడ్ నుండి కాట్రేవుపల్లి మీదుగా మక్తల్ వెళ్లే రోడ్డు పూర్తిగా పాడైపోయి అధ్వానంగా మారింది.దీంతో రోడ్లు సరిగా లేకపోవడంతో గ్రామ ప్రజలు అవస్థలు పడుతున్నారు.మళ్ళీ బుధవారం,గురువారం కురిసిన వర్షానికి రోడ్లు బురమయంగా మారి గుంతలు పడి ప్రయాణం చేయడానికి నరకయాతన పడాల్సి వస్తుందని ప్రజలు వాపోతున్నారు.బురద రోడ్లపై వాహనాలు దెబ్బతినడం,గుంతల్లో ఇరుక్కుపోవడం జరుగుతుందని వాహనదారులు వాపోతున్నారు. అధికారులు తక్షణమే మరమ్మతులు చేయించాలి:ఇక నిత్యం ఈ దారి గుండా ప్రయాణించే వాహనదారులు ఎప్పుడు ప్రమాదం జరుగుతుందోనని భయపడుతూ ప్రాణాలు గుప్పిట్లో పెట్టుకుని ప్రయాణిస్తున్నారు.అయినా కూడా సంబంధిత ఉన్నతాధికారులు నిమ్మకునీరెత్తనట్టు వ్యవహరిస్తున్నారంటూ వాహనదారుల ఆరోపణలు వినిపిస్తున్నాయి. వెలుగు ఉన్నప్పుడే ప్రయాణించలేని పరిస్థితి ఉంటే,రాత్రి వేళల్లో మాత్రం ఆదమరిస్తే ఆసుపత్రికే అన్నట్లుగా ఉంది ప్రస్తుతం పరిస్థితి.ఇదిలా ఉంటే నిత్యం పంట పొలాలకు వెళ్లే రైతులు తప్పని పరిస్థితిలో భయం భయంతో ప్రయాణించి ఇబ్బందులకు గురవుతున్నారు.ఇప్పటికైనా సంభంధిత అధికారులు, రాష్ట్ర మంత్రి, ఇతర ప్రజా ప్రతినిధులు స్పందించి తక్షణమే ప్రత్యేక నిధులను కేటాయించి రహదారి మరమ్మతులు చేయాలని ప్రజలు, వాహనదారులు, గ్రామ రైతులు వేడుకుంటున్నారు.

## తటాకాల్ని తలపిస్తున్న భూత్పూర్ చౌరస్తా రోడ్లు



తటాకంలా మారిన భూత్పూర్ చౌరస్తా నుంచి మహబూబ్‌నగర్ రోడ్

**భూత్పూర్,ఆగస్టు 30,ప్రభాతవార్త:** వర్షాకాలంలో భూత్పూర్ జాతీయ రహదారి కూడలిలో ఉన్న రోడ్లు తటాకాల్ని తలపిస్తున్నాయి. ముఖ్యంగా భూత్పూర్ చౌరస్తా నుంచి జిల్లా కేంద్రానికి వెళ్లే రహదారి గుంతలమై వర్షం నీటితో నిండి తటాకాలను మరిపిస్తున్నాయి. వాహనదారులు,ద్విచక్రవాహన చోధకులు, కార్లు, లారీలు,బస్సులు అత్యధికంగా వెళ్లే ఈ రొడ్డు చెర్వు మాదిరిగా మారి వాహనచోధకులు,పాదచారులు పలు ఇబ్బంధుల్ని కల్గిస్తోంది.చించోలి రోడ్డు విస్తరణలో భాగంగా చేపట్టిన రొడ్డు పనులు వర్షాలు పడుతుండడంతో పనులకు తాత్కాలికంగా బ్రేక్ పడడంతో రొడ్డుపై వర్షపు నీరు నిలిచి తటాకాల వలే దర్శనమిస్తున్నాయి.ఇక భూత్పూర్ చౌరస్తా నుంచి నాగర్‌కర్నూల్ రోడ్ చౌరస్తా వర్షం వల్ల పెద్ద గుంతగా ఏర్పడి వాహనదారులు కింద పడి ప్రమాదాలకు లోనవుతున్నారు.ఇకనైన సంబంధిత అధికారులు స్పందించి గుంటలమయమైన చౌరస్తా రోడ్లకు తక్షణం మరమ్మత్తులు చేపట్టి తమను ప్రమాదాల బారి నుంచి కాపాడాలని స్థానికులతో పాటు ప్రయాణీకులు,పాదచారులు కోరుతున్నారు.

# నైపుణ్యాలు పెంపొందించుకోవాలి

**పియు ఓరియంటేషన్ ప్రోగ్రాంలో వైస్ ఛాన్సలర్ శ్రీనివాస్**




మాట్లాడుతున్న జిఎన్ శ్రీనివాస్

**మహబూబ్‌నగర్ బ్యూరో, ఆగస్టు 30 ప్రభాతవార్త:** పాలమూరు విశ్వవిద్యాలయం లైబ్రరీ ఆడిటోరియంలో ఇంజనీరింగ్ మొదటి సంవత్సరము విద్యార్థిని విద్యార్థులకు ఓరియంటేషన్ కార్యక్రమం నిర్వహించారు. ముఖ్య అతిథిగా వైస్ ఛాన్సర్ ప్రొఫెసర్ జిఎన్ శ్రీనివాస్‌పాల్గొని ప్రసంగించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఇంజనీరింగ్ కళాశాలలో ప్రవేశం పొందినందుకు అభినందించారు. ప్రస్తుత సమాజంలో ఇంజనీరింగ్ విద్యార్థులకు చాలా ఉద్యోగ అవకాశాలు ఉన్నాయి కానీ ఆ ఉద్యోగాలు పొంద డానికి కావలసిన నైపుణ్యాలు లేకపోవటంతో విద్యార్థులు వారు చదువుకున్న చదువులలో రాణించలేకపోతున్నారని అన్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో శాస్త్ర సాంకేతిక రంగం చాలా త్వరిత గతిన అభివృద్ధి చెందుతున్నతరుణంలోవిద్యార్థులు సెమినార్లు, ఇంటెన్సీ ప్రోగ్రామ్స్, వర్క్ షాప్స్, మినీ ప్రాజెక్ట్ మేజర్ ప్రాజెక్ట్స్ పూర్తిచేయాలని సూచించారు.ఇంజనీరింగ్ కళాశాలలో నూతనంగా ప్రవేశం పొందిన విద్యార్థిని విద్యార్థులు పేపర్ ప్రజెంటేషన్, ప్రాజెక్టు ప్రిపరేషన్, పోస్టర్ ప్రజెంటేషన్ చేస్తూ జనరల్ స్కిల్స్ మరియు టెక్నికల్ స్కిల్స్ పెంపొందించుకోవాలని సూచించారు. ప్రొ॥పి.రమేష్ బాబు మాట్లాడుతూ యూనివర్సిటీలో ఉన్నటువంటి సెంట్రల్ లైబ్రరీ, కంప్యూటర్ ల్యాబ్, స్టడీ సర్కిల్, ఇండోర్ గేమ్స్, వసతి భవనాలు యూనివర్సిటీ అందిస్తున్నటువంటి అన్ని వసతులను సక్రమంగా వినియోగించుకొని జీవితంలో ముందడుగు వేయాలన్నారు. ఇంజనీరింగ్ కళాశాల డా. ప్రిన్సిపాల్ చంద్రకిరణ్ మాట్లాడుతూ సెల్ఫ్ డిసిప్లిన్ అలవరచుకోవాలని అన్నారు. కార్యక్రమంలో ఇంజనీరింగ్ కాలేజ్ వైస్ ప్రిన్సిపాల్ డా. గౌస్ మోహిద్దీన్, డా.డి. మధుసూదన్ రెడ్డి ప్రిన్సిపాల్ యూనివర్సిటీ పీజీ కాలేజ్, డా.ఎం.కృష్ణయ్య చీఫ్ వార్డెన్ పాలమూరు విశ్వవిద్యాలయం, డా. రవికాంత్ ప్రిన్సిపల్ ఫార్మాసి కాలేజ్, డా. ఏ కరుణాకర్ రెడ్డి ప్రిన్సిపల్ కాలేజ్ ఆఫ్ ఎడ్యుకేషన్,డా. ఎస్.ఎన్ అర్జున్ కుమార్, ప్లేస్మెంట్ సెల్ ఆఫీసర్, డా. మాలవి ప్రిన్సిపల్ లా కాలేజ్, ఇంజనీరింగ్ కళాశాలలో ప్రవేశం పొందిన విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## పదవీ విరమణ సర్వసాధారణం


**దేవరకద్ర ఎమ్మెల్యే జీ. మధుసూదన్‌రెడ్డి**



పదవి విరమణ పొందిన తహసీల్దార్‌ను సన్మానిస్తున్న ఎమ్మెల్యే జిఎంఆర్

**దేవరకద్ర,ఆగస్టు 30 ప్రభాతవార్త:** ఉద్యోగికి పదవి విరమణ సర్వసాధారణమని, వారి శేషజీవితం ఆనందంగా గడపాలని దేవరకద్ర ఎమ్మెల్యే జి..మధుసూదన్ రెడ్డి అన్నారు. శనివారం మహబూబ్‌నగర్ జిల్లా కలెక్టర్ మీటింగ్ హాల్లో దేవరకద్ర తహసిల్దార్ కృష్ణయ్యపదవి విరమణ ఆత్మీయ సన్మాన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా జిఎంఆర్ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ 38 సంవత్సరాలు విధి నిర్వహణలో అంకితభావంతో పనిచేసిన దేవరకద్ర తహసిల్దార్ కృష్ణయ్య పదవి విరమణ చేయడం గొప్ప విషయం అన్నారు. ఈ కార్యక్రమంలో అదనపుకలెక్టర్‌శివేంద్రప్రతాప్, ఎంపీడీవో శ్రీనివాసరావు, కౌకుంట్ల మండల అధ్యక్షులు రాఘవేందర్ రెడ్డి, దేవరకద్ర మండల అధ్యక్షులు అంజిల్ రెడ్డి, గోపన్ పల్లి శ్రీకాంత్ రెడ్డి, ఆర్ఐ శరత్, మార్కెట్ వైస్ చైర్మన్ హనుమంత్ రెడ్డి, శ్రీను పాల్గొన్నారు.

## గ్రామాలలో సోదర భావంతో కలిసి ఉండాలి



**ఇటిక్యాల ఆగస్టు 30, ప్రభాతవార్త;** గ్రామాలలో కుల మతాల కోతీతంగా సోదర భావంతో అన్నదమ్ములుగా కలిసి ఉండాలని కుల వివక్షతకు తావు ఉండరాదని ఆర్ఐ మనోహర్ గ్రామస్తులకు సూచించారు. శనివారం ముత్యాల మండల కేంద్రంలో పౌర హక్కుల దినోత్సవం సందర్భంగా గ్రామపంచాయతీలో స్థానిక పంచాయతీలో స్థానిక పంచాయతీ కార్యదర్శి రమేష్, గ్రామ పెద్దలు, గ్రామస్తులతో కలిసి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామస్తులతో ఆర్ఐ మనోహర్ మాట్లాడుతూ.. ప్రభుత్వ నిబంధనల మేరకు గ్రామాలలోకుల వివక్షత పట్ల చిన్నచూపు చూడరాదని అందరూ అన్నదమ్ముల్లాగా సోదర భావంతో కలిసిమెలిసి ఉంటూ గ్రామ అభివృద్ధి కోసం అందరూ ఒక్కతాటిపై ఉండాలన్నారు. ఈ సమావేశంలో జూనియర్ అసిస్టెంట్ అలీ భాష, మండల రేషన్ డీలర్ల సంఘం అధ్యక్షులు యుగంధర్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకుడు రామచంద్రారెడ్డి, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## గుండె పోటుతో సివిల్ సర్జన్ రాములు నాయక్ మృతి



రాములునాయక్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న వైద్యులు

**కల్వకుర్తి, ఆగస్టు 30 ప్రభాతవార్త:** కల్వకుర్తి పట్టణంలోని ప్రభుత్వాసుపత్రిలో పనిచేస్తున్న సివిల్ సర్జన్( జనరల్ సర్జరీ) డాక్టర్ ఎన్.రాములునాయక్ శనివారం ఉదయం 11 గంటలకు గుండె పోటుతో హైదరాబాద్‌లో శనివారం మృతి చెందారు. కల్వకుర్తి ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ శివరాం ఆధ్వర్యంలో ఆసుపత్రిలో రాములునాయక్ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వైద్యులు శివరాం మాట్లాడుతూ రాములునాయక్‌తో ఉన్న పరిచయం, ఆయన ప్రజలకుఅందించిన వైద్య సేవలను గుర్తు చేసుకున్నారు. అనంతరం మౌనం పాటించి రాములునాయక్ ఆత్మకు శాంతి చేకూరాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి వైద్యులు యశోదా బాయ్, వైద్యులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## బోధనభ్యాస సామాగ్రి మేళ

**వెల్దండ, ఆగస్టు 30 ప్రభాతవార్త:** వెల్దండ మండల కేంద్రంలోని మోడల్ పాఠశాలలో ఎంఈఓ చంద్రుడు అధ్యక్షతన మండలంలోని అన్ని ప్రాథమిక పాఠశాలలో నుండి తెలుగు, ఇంగ్లీష్, గణితం, ఈవీఎస్‌ల నుంచి వినుత్న రీతిలో వివిధ బోధనోపకారణాలు తీసుకొచ్చి ప్రదర్శించారు. టిఎల్ఎం మేళాను తహసీల్దార్ కార్తీక్ కుమార్ ప్రారంభించారు. స్థానిక పాఠశాల విద్యార్థులు ఉపాధ్యాయులు మేళలోని అంశాలను తిలకించారు. ముగింపు సమావేశంలో జిల్లాకు ఎంపికైన యూపీఎస్ అజిలాపూర్, పిఎస్ వెల్దండ, కొట్ర, బండోనిపల్లి, గొల్లొనిపల్లి, పోతేపల్లి, కుప్పగండ్ల, గుండాల పాఠశాలలోని ఉపాధ్యాయులకు బహుమతులుఅందజేసి వీటితో పాటు ప్రశంస పత్రం, జ్ఞాపికలు అందించారు.ఈ కార్యక్రమంలో కాంప్లెక్స్ హెచ్ఎంలు రవీందర్, శ్రీనివాసులు,ప్రేమకుమారి, సుగుణ,లక్ష్మణ్, సునీత, మహేశ్వరి, ఉపాధ్యాయులు రాజశేఖర్‌రెడ్డి, హరిప్రసాద్, రాఘవేందర్, రాజు, పద్మ,ఖాజా,రాములు, సురేందర్ ఉన్నారు.



బోధనభ్యాస సామాగ్రి మేళను తిలకిస్తున్న తహసీల్దార్ కార్తీక్‌కుమార్

## ఆదమరిస్తే అనంత లోకాలకే

**◆ రోడ్డు మలుపుల్లో పొంచి ఉన్న ప్రమాదం**



ప్రమాదకరంగా రోడ్డు మలుపులు

**నవాబుపేట, ఆగస్టు 30 ప్రభాతవార్త:** వాహనదారులు రోడ్డు మలుపుల దగ్గర ఆదమరిస్తే అనంత లోకాలకే అన్నట్టుగా రోడ్డు మలుపుల్లో చెట్లు ఏపుగా పెరిగి ప్రమాదం పొంచి ఉంది. నవాబు పేట మండల కేంద్రం నుండి మహబూబ్నగర్ వెళ్లే ప్రధాన రోడ్డు మార్గంలో ఎన్మనగండ్ల గేటు నుండి రుద్రారం వెళ్లే వరకు రెండు చోట్ల మూల మలుపులు వాహనదారుల పాలిట ఏపుగా పెరిగిన చెట్లతో వాహనదారుల ప్రయాణం ప్రమాదకరంగా మారింది. ఎనుమునుగండ్ల కాలేజీకి దగ్గరలో ఉన్నమూల మలుపు ప్రమా దకరంగా ఉంది. అలాగే కొంచెం ముందుకు దూరం వెళ్ళాక గద్ద గుండు దగ్గరగల గడ్డపైన మూల మలుపులో ఏపుగా పెరిగిన చెట్ల కారణంగా మలుపులో ఏ వాహనం ఎప్పుడు వస్తుందో ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందోనని వాహనాదారులు భయపడుతున్నారు. చుట్టూ పిచ్చి మొక్కలు పెరిగిపోవడంతో అక్కడ ముందు ఏ వాహనాలు వస్తున్నాయో తెలియక వాహనాదారులు ప్రమాదాల బారిన పడుతున్నారు. నిత్యంరద్దీగా ఉండేరోడ్డుపై కనీసం ప్రమాద సూచికలైనా పెట్టకపోవడం పట్ల జనాలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రమాదకర మూలమలుపుతో కూడిన రోడ్డులో రాత్రి వేళల్లో ప్రయాణం దినదిన గండంగా మారుతుందని జనాలు వాపోతున్నారు. పెరిగిన చెట్లను అలాగే వదిలేయడం కూడా ప్రమాదాలకు దారి తీసిన సంఘటనలు ఉన్నాయి. పగలు రాత్రి తేడా లేకుండా నిత్యం వందలాది వాహనాలు వెళ్లే దారిలో ప్రమాదకరంగా ఉన్న చెట్లను తొలగించాలని మూలమలుపులో వచ్చే వాహనాలు కూడా కనిపించేలాచెట్లను తొలగించాలని వాహనదారులు వాపోతున్నారు.

## జిల్లా హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ అధ్యక్షుడుగా సురేందర్ రెడ్డి

**ఉప్పునుంతల, ఆగస్టు30 ప్రభాతవార్త:** ఇంటర్నేషనల్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ నాగర్ కర్నూల్ జిల్లా అధ్యక్షుడుగా మండలంలోని లక్ష్మాపూర్ గ్రామానికి చెందిన ఏళ్ల సురేందర్ రెడ్డి ఎంపికయ్యారు. శనివారం ఇంటర్నేషనల్ హ్యూ మాన్ రైట్స్ కౌన్సిల్ తెలంగాణ స్టేట్ బోర్డు ఉప కార్యాలయంలో జరిగిన ప్రత్యేక సమావేశంలో బిజెపి నాయకులు ఏళ్ల సురేందర్‌రెడ్డినీ ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాకు అప్పగించిన బాధ్యతలు పూర్తి స్థాయిలోనిర్వహిస్తానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ ప్రెజెంట్ మొగిలి చంద్రు, హైకోర్టు అడ్వకేట్ ఎలమంచిలి శేషగిరిరావు, సురేష్, కల్వకుర్తి కల్వకుర్తి డివిజనల్ ప్రెసిడెంట్ సతీష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రతిభావంతులైన విద్యార్థులకు ప్రోత్సాహక నగదు

**ఊట్కూర్, ఆగస్టు 30 ప్రభాతవార్త :**లయన్స్ క్లబ్ ఆఫ్ ఊట్కూర్, మహబూబ్‌నగర్, నారాయణపేట టౌన్ సౌజన్యంతో 2024,25 విద్యాసంవత్సరంలో పదో తరగతిలో 500 మార్కులకు పైగా సాధించిన 12 మంది విద్యార్థులకు ఒక్కొక్కరికి రూ.1,100 చొప్పున ప్రోత్సాహక నగదు అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రెసిడెంట్ దొబ్బలి హనుమంతు, సెక్రటరీ శ్రీధర్, లయన్ అమృత్ శ్రీహరి,లయన్ గాజుల శ్రీనివాస్,లయన్ గోన వెంకటేష్ (ప్రెసిడెంట్ నారాయణపేట), లయన్ శ్రీహరి గౌడ్, లయన్ ఎల్కోటి జనార్దన్ రెడ్డి, లయన్ ప్రకాష్ రెడ్డి, పిఏసిఎస్ చైర్మన్ ఎం. బాల్రెడ్డి, లయన్ సత్యనారాయణరెడ్డి, లయన్ భరత్ (అడ్వకేట్), లయన్ శంకర్, లయన్ రామాంజనేయులు, అరవింద్, కాంగ్రెస్ మండల అధ్యక్షులు విగ్నేశ్వర్‌రెడ్డి, ఎంఈఓమాధవి, జడ్పీహెచ్ఎస్ బాలుర జి.హెచ్.యమ్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## స్థానిక ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించుకోవాలి

**అమరచింత ఆగస్టు 30, ప్రభాతవార్త:** వచ్చే స్థానిక ఎన్నికలు ప్రశాంతమైన వాతావరణంలో జరుపుకోవాలని అమరచింత మండల ఎంపీడీవో శ్రీనివాసులు అన్నారు. శనివారం ఎంపీడీవో కార్యాలయంలో అఖిలపక్ష పార్టీల నాయకులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రభుత్వ ఆదేశాల మేరకు అమరచింత మండలంలోని 14 గ్రామ పంచాయతీలలో పంచాయతీ కార్యదర్శులతో ఓటర్ లిస్టులో ఏర్పాటు చేశామని ఓటర్ లిస్టులో ఏమైనా తప్పులు ఉంటే అధికారులకు తెలియజేయాలని ఆయన కోరారు. అలాగే మండలంలో13,896 ఓట్లు ఉన్నాయని అందులోపురుషులు6,855 మహిళలు7,041 పోలింగ్ కేంద్రాలు120 ఉన్నాయని ఆయన తెలిపారు. స్థానిక ఎన్నికలు సజావుగా నిర్వహించడానికి రాజకీయ నాయకులు సహకరించాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో మండల ఎంపీఓ, నరసింహయ్య తోపాటు వివిధ రాజకీయ పార్టీలనాయకులు పాల్గొన్నారు.

## రాజకీయ పార్టీ నేతలతో ఎంపీడీవో సమావేశం

**నవాబుపేట, ఆగస్టు 30 ప్రభాతవార్త:** స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో స్థానిక సంస్థల ఎన్కలపై మండల అధికారి ఎంపీడీవో జయరాం నాయక్ వెంకట్ రెడ్డి శనివారం అన్ని పార్టీల నాయకులతో సమావేశంనిర్వహించారు. త్వరలో జరిగే ఎంపీటీసీ, జడ్పీటీసీ సర్పంచ్ ఎన్నికల్లో ఎన్నికల నియమ నిబం ధనలు పాటించి సజావుగా జరిగేందుకుఅన్ని పార్టీల నాయకులు సహకరించాలని సూచించారు.అలాగే గ్రామాలలోని ఓటర్ జాబితాను ఆయా గ్రామాలలో పొందు పరిచామని వాటిపై ఏమైనా మార్పులకు తెలియజేయాలని త్వరలోనే ప్రభుత్వం ఎన్నికల నోటిఫికేషన్ విడుదల చేసి ఎన్నికలు జరగనున్నాయన్నారు. ప్రచారం,పోలింగ్, కౌంటింగ్‌లో పాటించాల్సిన నియమ నిబంధన లపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పలు రాజకీయ పార్టీ నాయకులతో పాటు మండల అధికారులు వెంకట్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## నిరుద్యోగ యువతకు ఉచిత శిక్షణ

**మహబూబ్‌నగర్, ఆగస్టు30 ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖచే ట్రైకార్ ఎస్టీ కార్పొరేషన్, హైద్రాబాద్ ఆధ్వర్యంలో, గ్రామీణ ప్రాంత నిరుద్యోగ గిరిజన యువత కోసం డీడీయూ జీకేవై (డిడియు,జికెవై) పథకం కిందఉచిత శిక్షణ, వసతి సదుపాయాలతో స్వామి రామానంద తీర్థ గ్రామీణ సంస్థ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర గ్రామీణ ప్రాంత నిరుద్యోగ యువతకు క్రింది రంగాలలో 105 రోజుల ఉచిత శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు. 1) అకౌంట్స్ అసిస్టెంట్ (టాలీ), అర్హత బి.కాంఉత్తీర్ణత, 2) కంప్యూటర్ హార్డ్ వేర్ అసిస్టెంట్ అర్హత ఇంటర్ ఉత్తీర్ణత 3) ఆటోమొబైల్ 2 వీలర్ సర్వీసింగ్ అర్హత 10వ తరగతి ఉత్తీర్ణత 4) సోలార్ సిస్టమ్ ఇన్‌స్టలేషన్ అండ్ సర్వీస్ అర్హత 10వ తరగతి/ఐటీఐ ఉత్తీర్ణత ఇతర అర్హతలు 1)అభ్యర్థుల వయస్సు 15 నుండి30 సంవత్సరాల మధ్య ఉండాలి 2) అభ్యర్థులు తప్పనిసరిగా గ్రామీణ ప్రాంతానికి చెందినవారై ఉండాలి 3) చదువులు కొనసాగిస్తున్న వారు అర్హులు కారు తీసుకురావలసిన పత్రాలు 1) ఒరిజినల్ సర్టిఫికేట్లు జిరాక్స్ ప్రతులు 2) పాస్‌పోర్ట్ సైజ్ ఫోటోలు 3) ఆధార్ కార్డ్ 4) రేషన్ కార్డ్ ఇంటర్వ్యూ స్థలం స్వామి రామానంద తీర్థ గ్రామీణ సంస్థ, జలాల్‌పూర్ (గ్రా), పోచంపల్లి (మండలం), యాదాద్రి భువనగిరి జిల్లా, తెలంగాణ,అడ్మిషన్ చివరి తేదీ: 01.09.2025. ఈ అవకాశమును గిరిజన నిరుద్యోగయువత సద్వినియోగం చేసుకోవాలని ప్రకటనలో తెలిపారు. మిగతా వివరములకు, జనరల్ మేనేజర్, ట్రైకార్, హైదరాబాద్‌లో సంప్రదించగలరు.

## వయో వృద్ధుల సమస్యల దరఖాస్తులను ఆన్‌లైన్ ద్వారానే సమర్పించాలి

■ గద్వాల జిల్లా కలెక్టర్ బి.ఎం.సంతోష్

**గద్వాల, ఆగస్టు30, ప్రభాతవార్త:** వయోవృద్ధుల సంరక్షణలో సమస్యలు తలెత్తితే చట్టపరంగా వారి పోషకులపై చర్యలు చేపట్టేందుకు దరఖాస్తులు, అభ్యర్థనలు పూర్తిగా ఆన్‌లైన్ ద్వారానే సమర్పించాలని జిల్లా కలెక్టర్ బి.ఎం.సంతోష్ ఒక ప్రకటనలో తెలిపారు. చట్టం ప్రకారం వృద్ధాప్యంలో ఉన్న తల్లిదండ్రులు, దత్తత తల్లిదండ్రులు, వయోవృద్ధులు తమ పిల్లలు లేదా చట్టబద్ధమైన సంరక్షకుల నుండి పోషణ కోరే హక్కు కలిగి ఉంటారని, వృద్ధాప్యంలో వారిని ఎలాంటి ఇబ్బందులకు గురి చేయకుండా పిల్లలు/సంబంధితులు తమ తల్లిదండ్రులు, వృద్ధులను పోషించే పూర్తి బాధ్యత వారి పిల్లలదే అన్నారు. వృద్ధాప్య తల్లిదండ్రుల పోషణకు సంబంధించి నిర్లక్ష్యంగా వ్యవహరించే వారిపై చట్టపరమైన చర్యలు ఉంటాయని, ఆన్లైన్ ద్వారా దాఖలయ్యే మెయింటెనెన్స్ ఫిర్యాదులను ట్రిబ్యునల్ ద్వారా 90 నుండి 120 రోజుల్లో పరిష్కరించబడతాయని తెలిపారు. పిల్లలు తమ వృద్ధాప్య తల్లిదండ్రులకు ఆహారం, నివాసం, వైద్య ఖర్చుల కోసం నెలకు గరిష్టంగా రూ.10,000/ వరకు భృతి అందించాల్సి ఉంటుందని, నిబంధనలను పాటించకపోతే మూడు నెలలు జైలు శిక్ష లేదా రూ. 5000/ జరిమానా లేదా రెండు విధించబడవచ్చున్నారు. అలాగే వృద్ధుల పోషణ కోసం బదిలీ చేసిన ఆస్తిని షరతులు పాటించనపుడు ఆస్తి బదిలీ రద్దు చేయబడుతుందని తెలిపారు. ఈ చట్టం ప్రకారం పిల్లలు వృద్ధాప్యంలో ఉన్న తమ తల్లిదండ్రులను పోషించడం తమ కర్తవ్యంగా భావించాలని అన్నారు. నిర్లక్ష్యానికి గురైన వయోవృద్ధుల ఆస్తి దస్తావేజు రద్దు కోసం రెవెన్యూ డివిజనల్ అధికారికి, ఆస్తి నుండి తొలగింపు గురించి కలెక్టర్‌కు దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. దరఖాస్తుదారులు తమ ఫిర్యాదులను (టిఎస్‌సిఎంఎంఎస్) తెలంగాణ కేస్ మేనేజ్మెంట్ అండ్ మానిటరింగ్ సిస్టం పోర్టల్‌లో మాత్రమే ఆన్లైన్ ద్వారా దరఖాస్తు చేసుకొని రసీదు తీసుకోవాలని అన్నారు. వృద్ధుల హక్కుల పరిరక్షణ కోసం ఈ అవకాశాన్ని వృద్ధులందరూసద్వినియోగంచేసుకోవాలని తెలిపారు. నేరుగా అందజేసే దరఖాస్తులు స్వీకరించ బడవని, పరిగణలోకి రావని కలెక్టర్ స్పష్టం చేశారు.

## ఉదయం 11:30.. సాయంత్రం 4..



### మహబూబ్‌నగర్ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో ఇష్టారాజ్యం

**మహబూబ్‌నగర్, ఆగస్టు30 ప్రభాతవార్త:** మహబూబ్‌నగర్ సబ్ రిజిస్టర్ కార్యాలయంలో అధికారులు ఇష్టరాజ్యాంగా వ్యవహరిస్తున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. సమయపాలన పాటించకపోవడంతో స్లాట్‌బుక్ చేసుకున్న వారు ఇబ్బందులు పడుతున్నారు. అదే కార్యాలయానికి ఉదయమే ఆలస్యంగా రావడంతో సాయంత్రం వరకు బుక్ చేసుకున్న స్లాట్లు అన్ని పెండింగ్‌లో ఉండిపోతున్నాయి. ఉదయం 11:30 గంటల తర్వాత కార్యాలయానికి రావడం సాయంత్రం నాలుగు గంటలకే కార్యాలయాన్ని విడిచి వెళ్తున్నట్లు చెబుతున్నారు. చాలావరకు మధ్యాహ్నం తర్వాతనే రిజిస్ట్రేషన్లు ఎక్కువగా అయ్యే అవకాశం ఉంటుంది. అప్పుడే కార్యాలయం అంతా రద్దీగా ఉంటుంది. అయితే అదేసమయంలో మహబూబ్నగర్‌సబ్ రిజిస్ట్రార్2 సమయపాలన పాటించకుండా ఇబ్బందులకు గురి చేస్తున్నట్లు ఆరోపణలు వస్తున్నాయి. సబ్ రిజిస్ట్రార్లు సమయపాలన పాటించేలా చూడాలని డాక్యుమెంటు రైటర్లతో పాటు స్లాట్ బుక్ చేసుకున్న వారు కోరుతున్నారు

## రైతులకు తప్పని యూరియా తిప్పలు



వినతి పత్రం సమర్పిస్తున్న బిజెపి నాయకులు

**ఊట్కూర్, ఆగస్టు 30 ప్రభాతవార్త:** ఊట్కూరు మండల కేంద్రంలోని ఏవో గణేష్ రెడ్డికి రైతులు యూరియాను సకాలంలో పంపిణీ చేసి కష్టాల్నుంచి బయటపడేలా చూడాలని వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షులు చంద్రశేఖర్ గౌడ్, బీజేవైఎం జిల్లా అధ్యక్షులు ఎం.భరత్ కుమార్, మాజీ ఎంపిటిసి సభ్యులు కిరణ్, సీనియర్ నాయకులు ఆశప్ప, వెంకటేష్, నరసింహ గౌడ్, ప్రతాపరెడ్డి, లక్ష్మణ్, గోపాల్, హనుమంతు తదితరులు పాల్గొన్నారు.

## అవినీతి నిరోధక సంస్థ ఆధ్వర్యంలో మానవ హక్కులపై అవగాహన ర్యాలీ




**మక్తల్ టౌన్, ఆగస్టు 30 ప్రభాతవార్త:** మక్తల్ పట్టణంలో హ్యూమన్ రైట్స్ అండ్ యాంటీ కరప్షన్ ఫోరం మానవ హక్కులు, అవినీతి నిరోధక సంస్థ ఆధ్వర్యంలో స్థానిక నెహ్రూ గాంధీ నుంచి ప్రభుత్వ డిగ్రీ కాలేజ్ వరకు అవగాహన ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమానికి హ్యూమన్ రైట్స్ అండ్ యాంటీ కరప్షన్ ఫోరం జాతీయ అధ్యక్షులు డా. మోహన్ రావు నల్వాడే ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, బాల్యవివాహాలు గృహహింస మాదక ద్రవ్యాలపై ఉన్న చట్టాల గురించి అవగాహన కల్పించడంతోపాటు రాజ్యాంగం దేశ పౌరులకు కల్పించిన మానవ హక్కుల గురించి వివరించారు. ప్రతి ఒక్కరూ కచ్చితంగా మానవ హక్కులపై కనీస అవగాహన కలిగి ఉండాలన్నారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు తంగిడి నాగరాజు, ఉపాధ్యక్షులు గవినోల్ల జయపాల్ రెడ్డి, జనరల్ సెక్రటరీ డా. శ్రీరామ్, సెక్రటరీలు సూర్య ఆంజనేయులు ,కేశవరెడ్డి, కట్టా వెంకటేష్, శరణప్ప, సాదిక్,నదియా, అరుణ, స్వప్న, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## బాంబు స్క్వాడ్ పోలీసుల తనిఖీలు



**ఊట్కూర్ ఆగస్టు 30 ప్రభాతవార్త:** జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ ఐపీఎస్ ఆదేశాల మేరకు ఊట్కూర్ మండలంలో బాంబు డిస్పోజల్ పోలీస్ బృందం, డాగ్ స్క్వాడ్ పోలీసులు ముందస్తు భద్రత చర్యల్లో భాగంగా విస్తృత తనిఖీలు చేపట్టారు. గణేష్ మండపాలు, ప్రార్థన మందిరాలు, నిమజ్జనం జరిగే చెరువు పరిసరాలు, ప్రధాన చౌరస్తాలు, పులిమామిడి, మగ్దూంపూర్, బిజ్వార్ గ్రామాల వద్ద తనిఖీలు నిర్వహించారు. ఎక్కడైనా అనుమానాస్పద బ్యాగులు, వాహనాలు కనపడితే వెంటనే పోలీసులకు లేదా డయల్ 100కు సమాచారం ఇవ్వాలని ఎస్పీ విజ్ఞప్తి చేశారు. నవరాత్రి ఉత్సవాల సందర్భంలో ప్రజలు శాంతియుతంగా పండుగలు జరుపుకోవాలని, పోలీసుల తనిఖీలకు సహకరించాలని కోరారు.

## రైతు చెంప చెల్లుమనిపించడమేనా మీ సోకాల్డ్ ప్రజాపాలన

### మాజీ ఎమ్మెల్యే యస్.రాజేందర్‌రెడ్డి

**నారాయణపేట టౌన్, ఆగస్టు30 ప్రభాతవార్త:** రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వంపై మాజీ ఎమ్మెల్యే రాజేందర్ రెడ్డి తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. యూరియా అడిగినందుకు రైతు చెంప చెల్లుమని పించడమేనా మీ సోకాల్డ్ ప్రజా పాలన ఇందిరమ్మ రాజ్యం అంటే ఇదేనాయని మాజీ ఎమ్మెల్యే రాజేందర్ రెడ్డి ప్రశ్నించారు. ఈ ముఖ్యమంత్రికి తెలిసిన విద్యలు రెండే మాటలు చెప్పడం మాటలు మార్చడం అని రాజేందర్‌రెడ్డి విమర్శించారు. యూరియా విషయంలో మొదటి నుంచి ఇప్పటిదాకా ఏం చెప్పారు. రాష్ట్రంలో యూరియా కొరతే లేదన్నారు. ఏఐతో ఫేక్ ఫోటోలతో ప్రచారం అన్నారు. రాష్ట్రంలో రైతుల క్యూలైన్లే లేవన్నారు. తరువాత క్యూలో ఉన్నవాళ్లు రైతులే కాదన్నారు. బీఆర్ఎస్ కార్యకర్తలే లైన్‌లో నిల్చున్నారన్నారు. చివరికి యూరియా కొరత నిజమేనని ఒప్పుకున్నారు. కానీ కారణం మాదికాదు కేంద్రంలోని బీజేపీది అన్నారు. రష్యా ఉక్రెయిన్ వార్ వల్లే ఈ సంక్షోభం అన్నారు. యుద్ధం వల్ల కాదు కాంగ్రెస్ సిద్ధంగా లేకపోవడం వల్ల యూరియా సంక్షోభం అని రైతులకు అర్థమైపోయిందని నిలదీశారు.

### తరగతి గదిలో టీచింగ్ లెర్నింగ్ మెటీరియల్ వినియోగం..

# విద్యార్థుల అభ్యసన అభివృద్ధికి మార్గం

- డీఈఓ రమేష్ కుమార్



సమావేశంలో మాట్లాడుతున్న డీఈఓ రమేష్‌కుమార్

**అచ్చంపేట, ఆగస్టు 30 ప్రభాతవార్త:** అచ్చంపేట పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో శనివారం మండల స్థాయిలో నిర్వహించిన టిఎల్‌ఎం మేళాలను జిల్లా విద్యాధికారి ఏ.రమేష్ కుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా డీఈఓ రమేష్‌కుమార్ మాట్లాడుతూ టీచింగ్ లెర్నింగ్ మెటీరియల్ వినియోగం ద్వారా విద్యార్థుల్లో సృజనాత్మకత, ఆసక్తి, వినూత్న ఆలోచనలు పెరుగుతున్నాయని డీఈఓ తెలిపారు. పాఠ్య విషయాలను స్పష్టంగా, సరళంగా అర్థమయ్యేలా చేయడంలో టీచింగ్ లెర్నింగ్ మెటీరియల్ కీలకపాత్ర పోషిస్తుందని ఆయన పేర్కొన్నారు. తరగతి గదిలో ఉపాధ్యాయులు విధిగా వినియోగించాలని ఆయన సూచించారు. గ్రాఫిక్స్, మోడల్స్, ఫ్లాష్ కార్డులు, ఆటల రూపంలో ఉన్న ఉపాధ్యాయ సహాయక సామగ్రి విద్యార్థుల దృష్టిని ఆకర్షిస్తుందని, ఇది తరగతిలో క్రియాశీలతను పెంచి, విద్యా ప్రమాణాలను మెరుగుపరచడంలో ఉపకరిస్తుందని డీఈఓ పేర్కొన్నారు. ఈ మేళాలో వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు, విద్యార్థులు తయారు చేసిన టీచింగ్ లెర్నింగ్ మెటీరియల్స్ ప్రదర్శనలను డీఈఓ రమేష్ కుమార్ వాటిని పరిశీలించి, విద్యార్థులను అభినందించారు. ఉపాధ్యాయులను ప్రోత్సహిస్తూ ప్రతి తరగతిలో ఈ సామగ్రిని వినియోగించి, బోధనను సజీవంగా మార్చాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి జీవన్ కుమార్, హెచ్‌ఎంలు, ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## బాగా చదువుకుని భవిష్యత్తులో ఉన్నత స్థాయికి ఎదగాలి

■ నారాయణ పేట జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ ■ చిన్నారులకు స్పోర్ట్స్ డ్రెస్‌లు అందజేసిన కలెక్టర్



స్పోర్ట్స్ డ్రస్‌లు అందజేస్తున్న కలెక్టర్

**నారాయణ పేట, ఆగస్టు30 ప్రభాతవార్త:** నారాయణపేట జిల్లా కేంద్రంలోని సుభాష్ రోడ్ వద్ద గల బాలసదనం అనాథ ఆశ్రమం చిన్నారులకు జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ శనివారం స్పోర్ట్స్ డ్రెస్‌లను అందజేశారు. సదనంలోని మొత్తం 48 మంది అనాథ చిన్నారులకు కలెక్టర్ తన నిధులతో స్పోర్ట్స్ డ్రెస్ లను, చెస్, క్యారమ్,షటిల్, రింగ్ బాల్,ఆట వస్తువులను స్థానిక సంస్థల జిల్లా అదనపు కలెక్టర్ సంచిత్ గాంగ్వర్‌తో కలిసి పంపిణీ చేశారు. స్పోర్ట్స్ బూట్లను కూడా తెప్పించాలని నిర్వాహకులకు సూచించారు. ఈ సందర్భంగా కలెక్టర్ చిన్నారులతో ముచ్చటించారు బాగా చదువుకుని భవిష్యత్తులో ఉన్నత స్థాయికి ఎదగాలని సూచించారు. చదువుతోపాటు ఆసక్తి ఉన్న ఆటలు ఆడాలని చెప్పారు. సదనంలో భోజనం బాగా ఉంటుందా లేదా అని ఆ చిన్నారులను అడిగి తెలుసుకున్నారు. చిన్నారులకు కరాటే శిక్షణ ఇప్పించాలని కూచిపూడి నృత్యం నేర్పించాలని డీసీపీఓ కరిష్మాను ఆదేశించారు అనంతరం సదనం పక్కనే ఉన్న వయోవృద్ధుల ఆశ్రమంలో ఆశ్రయం పొందుతున్న ఏడుగురు వృద్ధులకు చీరలను పంపిణీ చేసిన కలెక్టర్ వారి ఆరోగ్య పరిస్థితిని గురించి అడిగి తెలుసుకున్నారు. ఆశ్రమంలో భోజనం ఎలా ఉంటుందని ఏమైనా ఇబ్బందులు ఉంటే తనకు చెప్పాలని కోరగా తమకు అన్ని వసతులతో పాటు మంచి భోజనం ఇస్తున్నారని వృద్ధులు తెలిపారు. ఈ కార్యక్రమంలో బాల సదనం వయోవృద్ధుల ఆశ్రమ నిర్వాహకులు సిబ్బంది పాల్గొన్నారు.

# అధిక ధరలకు విక్రయిస్తే కఠిన చర్యలు

■ వ్యవసాయ శాఖ ఏడిఏ దామోదర్



డీలర్ల సమావేశంలో మాట్లాడుతున్న ఏడీఏ దామోదర్

**ఆత్మకూర్ ఆగస్టు30, ప్రభాతవార్త;** ప్రస్తుత ఖరీఫ్ సీజన్లో యూరియా కొరతను దృష్టిలో ఉంచుకుని అధిక ధరకు విక్రయించేందుకు ప్రయత్నాలు చేస్తే చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని వ్యవసాయ శాఖ అడిషనల్ అధికారి కొత్తకోట దామోదర్ డీలర్లను హెచ్చరించారు. శనివారం రోజు ఆత్మకూరు మండలంలోని జూరాల గ్రామంలో గల రైతు వేదికలో ఏర్పాటు చేసిన ఉమ్మడి మండలాల ప్రైవేటు ఎరువుల డీలర్ల సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతిడీలరు తమ షాపులో యూరియా స్టాక్ బోర్డును మరియు ఎంఆర్పి ధరకు విక్రయిస్తున్నట్లుగా స్పష్టమైన నోటీసు అతికించి ఉంచాలని అంతేకాకుండా ఆయా డీలర్లకు సంబంధించిన గోడౌన్లలో ఒక్క బస్తా ఏరియా అదనంగా ఉన్నా కూడా చట్టపరమైన చర్యలు తీసుకునేందుకు ఉన్నతాధికారుల ఆదేశాలు ఉన్నాయని ఆయన అన్నారు. ప్రతి రైతుకు రెండు బస్తాల యూరియా చొప్పున అందించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని మరో రెండు మూడు రోజుల్లో యూరియా సమస్య తీర్చేందుకు అన్ని రకాల చర్యలు తీసుకుంటున్నట్లుగా ఆయన తెలిపారు. గడచిన వారం రోజులుగా ఉమ్మడి ఆత్మకూర్ అమరచింత మండలాల్లో యూరియా కొరతతో రైతుల పడుతున్న ఇబ్బందులను గుర్తించి తక్షణమే అవసరమైన మేర యూరియా సరఫరా చేసేందుకు జిల్లా ఉన్నతాధికారులు ఆదేశాలు జారీ చేసినట్లుగా ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో అమరచింత ఆత్మకూరు మండలాలకు చెందిన ఎరువుల డీలర్లు ఆత్మకూరు ఏవో వినయ్ కుమార్ అమరచింత ఏవో అరవిందు పాల్గొన్నారు.

## గణేష్ నిమజ్జనం రూట్ మార్గాన్ని పరిశీలించిన జిల్లా ఎస్పీ



గణేష్ నిమజ్జనం రూట్ మార్గాన్ని పరిశీలిస్తున్న ఎస్పీ

**ఊట్కూర్, ఆగస్టు 30 ప్రభాతవార్త:** జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ ఐపీఎస్ గారు ఊట్కూర్‌లో గణేష్ నిమజ్జనం రూట్ మార్గాన్ని పరిశీలించారు. భవాని టెంపుల్‌లో భవాని మాత, వినాయకుడిని దర్శించుకున్న అనంతరం ఉత్సవ కమిటీ సభ్యులతో ర్యాలీ మార్గాన్ని పరిశీలించారు. వివేకానంద చౌరస్తా, పంచ మసీద్, మాగ్దూం పూర్ చౌరస్తా, భవాని మందిర్, బస్టాండ్, దేవినగర్, కార్గిల్ చౌరస్తా మీదుగా ఊట్కూరు చెరువు వరకు పరిశీలన జరిగింది. కరెంటు వైర్లు, చెట్ల కొమ్మలు, ముళ్ళ కంచెలు తొలగించాలని, గుంతల వద్ద ప్యాచ్ వర్క్ చేయాలని అధికారులకు సూచించారు. చెరువు వద్ద లైటింగ్, బ్యారికేట్స్, శుభ్రత పనులు చేయాలని సూచించారు. పెద్ద విగ్రహాల కోసం క్రేన్ ఏర్పాటు చేయమని కమిటీ విజ్ఞప్తికి స్పందించి కలెక్టర్‌తో మాట్లాడతానని హామీ ఇచ్చారు. శోభాయాత్రకు పటిష్ట బందోబస్తు ఉంటుందని, ప్రజల ఆరోగ్యం దృష్ట్యా దీరిలకు అనుమతి లేదని, అందరూ సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ఈ పరిశీలనలో మక్తల్ సీఐ రామ్ లాల్, ఉట్కూరు ఎస్సై రమేష్, మండల అధికారులు, ఉత్సవ కమిటీ సభ్యులు అరవింద్, భరత్, సూర్య ప్రకాష్ రెడ్డి, విగ్నేశ్వర రెడ్డి, అనిల్ మహేశ్వర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కూరగాయల సాగుపై రైతులకు అవగాహన



రైతులకు అవగాహన కల్పిస్తున్న దృశ్యం

**బాలానగర్, ఆగస్టు 30 ప్రభాతవార్త:** బాలానగర్ మండల పరిధిలోని చిన్నరేవల్లి గ్రామ పంచాయతీలో ఉద్యాన శాఖ ఆధ్వర్యంలో రైతులకు కూరగాయల సాగుపై అవగాహన మరియు శిక్షణ కార్యక్రమాన్ని ఉద్యాన శాఖ అధికారి మహేందర్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా మహేందర్ మాట్లాడుతూ ఉద్యాన శాఖ ద్వారా ప్రస్తుతం కూరగాయల సాగు పెంచుటకై తీసుకుంటున్నచర్యలు, అందిస్తున్న రాయితీల గురించి వివరించారు. ప్రస్తుతం కూరగాయల సాగు కోసం రైతులకు ఉచితంగా టమోటా, వంకాయ,మిరప నారు జీడిమెట్లలోని ఉద్యాన నర్సరీ ద్వారా అందిస్తున్నామని, అలాగే మల్చింగ్‌పై 50 శాతం రాయితీ ఇస్తున్నట్లు తెలిపారు. డ్రిప్ ఎస్సీ,ఎస్టీ రైతులకు 100 శాతం, చిన్న, సన్న కారు రైతులకు 90 శాతం, పెద్ద రైతులకు 80 శాతం రాయితీ పై పరికరాలు అందుబాటులోఉన్నందున రైతులు సద్వినియోగపరుచుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల ఉద్యాన అధికారులు దీప, నాగరాజు, పెద్ద ఎత్తున రైతులు పాల్గొన్నారు.

## సీఎం సహాయ నిధి నిరుపేదలకు వరం

**వెల్దండ, ఆగస్టు 30 ప్రభాతవార్త:** సీఎం సహాయ నిధి పథకం ఆర్థిక స్తోమతలేని అట్టడుగు వర్గాల నిరుపేదలకు వరంలాంటిదని కంటోనీపల్లి మాజీ సర్పంచ్ రామకృష్ణ అన్నారు. ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి సహకారంతో మండలంలోని కంటోనిపల్లి గ్రామనికి చెందిన తోట సుచిత్రకు మంజూరైన రూ.60వేల రూపాయల చెక్కును మాజీ సర్పంచ్ రామకృష్ణ అందజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు చందురెడ్డి, మల్లేష్, వంశీ, ప్రవీణ్‌తో పాటు తదితరులు ఉన్నారు.



## ఇందిరమ్మ ఆత్మీయ భరోసా అమలు చేయాలి




అఖిలభారత వ్యవసాయ కార్మిక సంఘం తరపున ధర్నా చేస్తున్న దృశ్యం

**ధన్వాడ, ఆగస్టు 30 ప్రభాతవార్త :** ధన్వాడ మండలం ఎమ్మార్వో ఆఫీస్ దగ్గర అఖిలభారత వ్యవసాయ కార్మిక సంఘం తరపున ధర్నా చేసి తహసిల్దార్ సింధుజకు వినతి పత్రం ఇవ్వడం జరిగింది. జిల్లా వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు వై. రాజు మాట్లాడుతూ తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆరు గ్యారెంటీలలో భాగమైన ఆత్మీయ భరోసా కింద వ్యవసాయ కూలీలకు రూ. 12 వేలు అమలు చేయాలని కోరారు. అదేవిధంగా కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం ఉపాధి హామీ కూలి దినాలను 200 రోజులకు పెంచాలని కూలీ రేటు రూ.600 కు పెంచి ఇవ్వాలని జిల్లా వ్యవసాయ కార్మిక సంఘం తరపున డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కె.కథలప్ప, పివైఎల్ టి.తిరుమలేష్, జి.అంజి ఎంకప్ప, సంతోష్, వై.నరసింహులు, తిరుమలయ్య, జోగేశ్ పాల్గొన్నారు.

## బీఆర్పీఎల్ క్రికెట్ అసోసియేషన్ లోగో ఆవిష్కరణ

**రాజాపూర్, ఆగస్టు 30 ప్రభాతవార్త:** రాజాపూర్ బాలానగర్ ఉమ్మడి మండలాల్లో నిర్వహించ తలపెట్టిన బీఆర్పీఎల్ క్రికెట్ అసోసియేషన్ టీంల లోగోలను శనివారం టాలెంట్ క్రికెట్ అసోసియేషన్ అధ్యక్షులు రాజు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రాజు మాట్లాడుతూ లైవ్ క్రికెట్ టోర్నమెంట్‌ను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకొని తమ తమ ప్రతిభను కనబరిచి నగదు బహుమతులను పొందాలని ఈ సందర్భంగా ఆయన కోరారు. ఉమ్మడి మండలాలకు చెందిన పలువురు యువకులు ముందుకు వచ్చి టీంలు సొంతం చేసుకోవడం పట్ల రాజు సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు యువకులు, క్రీడాకారులు ఉన్నారు.

## వాయిదా పడ్డ టెండర్లు

**చిన్న చింతకుంట, ఆగస్టు30 ప్రభాతవార్త:** శ్రీ కురుమూర్తి స్వామి వార్షికబ్రహ్మోత్సవాలలో వివిధ వ్యాపారాలు నిర్వహించుకునేందుకు టెండర్లను దేవాదాయ ధర్మాదాయ శాఖ ఆహ్వానం మేరకు వాయిదా పడ్డ టెండర్లను శనివారం దేవస్థానం అన్నదాన సత్రంలో నిర్వహించారు. ఈనెల 20న నిర్వహించిన టెండర్లలో కొబ్బరికాయలు అమ్ముకొనుట, పూజా సామాగ్రి అమ్ముకొనుటకు గాను టెండర్లు నిర్వహించగా సరైన పాట రాకపోవడంతో వాయిదా పడగా శనివారం మరోమారు కొబ్బరికాయలు, పూజా సామాగ్రి అమ్ముకొనుటగానువేలంపాటను నిర్వహించగా మరో మారు సరైన పాట రాకపోవడంతో వాయిదా వేసినట్లు ఆలయ ఈవో మదనేశ్వర్‌రెడ్డి, దేవస్థానచైర్మన్ గోవర్ధన్ రెడ్డిలు తెలిపారు. తదుపరి తేదీని నిర్ణయించి నోటిఫికేషన్ ద్వారా తెలుపుతామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ధర్మకర్తల మండల సభ్యులు భాస్కరాచారి, కమలాకర్, నాగరాజు, శ్రీధర్ రెడ్డి, గౌని రాము, రాములు, చక్రవర్ధన్ రెడ్డి, భారతమ్మ పాల్గొన్నారు.

## శక్తిపీఠం ఆధ్వర్యంలో శ్రీమహాగణపతి బ్రహ్మోత్సవాలు

**నారాయణ పేట, ఆగస్టు 30 ప్రభాతవార్త:** నారాయణపేటలోని శక్తిపీఠం సంత్ మఠ మూల మహా సంస్థానం ఆధ్వర్యంలో జరుగుతున్న మహాగణపతి బ్రహ్మోత్సవాలు శనివారం నాలుగో రోజుకు చేరాయి. భాద్రపద శుద్ధ సప్తమి సందర్భంగా విశేష పంచామృతాభిషేకం, దుర్వార్చన, వరగణపతి, హవనం, ప్రముఖ కృష్ణయజుర్వేద స్మార్త పండితులు విభావసు పురోహిత్ అగ్నిహోత్రిఆధ్వర్యంలో నిర్వహించబడ్డాయి. ఈ పూజా కార్యక్రమాలలో తొన్ని లక్ష్మీ మల్లికార్జున్ దంపతులు, మల్లెవోని లక్ష్మీ కృష్ణ దంపతులు కుటుంబ సభ్యులతో కలిసి పాల్గొన్నారు. అనంతరం శక్తిపీఠం వ్యవస్థాపకులు డా.స్వామి శాంతానంద పురోహిత్ భక్తులందరికీ ఆశీర్వాదాలు అందజేశారు. మధ్యాహ్నం అన్నదాన సాయంత్రం శాంతానంద పురోహిత్ విచ్చేసిన భక్తులకు ఆధ్యాత్మిక ప్రవచనం అందించారు. అన్ని కార్యక్రమాలు శక్తిపీఠం స్వామిజి వారి పర్యవేక్షణలో విజయవంతంగా నిర్వహించబడ్డాయి.

## హరిత విద్యాలయ రేటింగ్‌పై ఉపాధ్యాయులకు శిక్షణ

**ఊట్కూర్, ఆగస్టు 30 ప్రభాతవార్త :** ఉట్కూరు మండలంలోని పీఎం బాలికల ఉన్నత పాఠశాలలో నిర్వహించిన స్వచ్ఛ్ హరిత విద్యాలయ రేటింగ్ (యస్‌ఎచ్‌వీఆర్) పై ఉపాధ్యాయులకు ప్రత్యేక శిక్షణ కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో ఎంఈఓ మాధవి మాట్లాడుతూ – పాఠశాలలో తాగునీటి సదుపాయం, మరుగుదొడ్లు,చేతులు కడుక్కోవడానికి సౌకర్యాలు,వ్యర్థాల వర్గీకరణ, పచ్చదనం వంటి అంశాలు ఎస్.ఎచ్.వి.ఆర్.లో కీలక ప్రమాణాలని తెలిపారు. విద్యార్థులలో పరిశుభ్రత అలవాట్లు పెంపొందించడం, పాఠశాల ప్రాంగణాన్ని పచ్చదనంతో నింపడం, పర్యావరణానికి అనుకూల జీవనశైలిని అలవరచుకోవడమే ఈ మిషన్ ప్రధాన లక్ష్యమని వివరించారు. అలాగే ఎస్.ఎచ్.వి.ఆర్.లో భాగంగా పాఠశాలలు జిల్లా, రాష్ట్ర, జాతీయ స్థాయిలలో గుర్తింపులు పొందే అవకాశం ఉంటుందని తెలిపారు. ఉపాధ్యాయులు, విద్యార్థులు అందరూచురుకుగా పాల్గొని పాఠశాలలను ఆదర్శంగా తీర్చిదిద్దాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ మాధురి, జి.ఎచ్.ఎమ్. కుసుమ, ఎస్.ఎచ్.వి.ఆర్. ఆర్.పి.లు నర్సిములు,నర్సింహారెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## సిపిఎస్ రద్దు కోసం మహాధర్నాకు పిలుపు



మహాధర్నాకు సంబంధించిన గోడపత్రిక విడుదల చేస్తున్న దృశ్యం

**ఊట్కూర్, ఆగస్టు 30 ప్రభాతవార్త :** ఉద్యోగులకు శాపంలా మారిన సిపిఎస్ విధానాన్ని రద్దు చేయాలని పిఆర్టియు టీఎస్ రాష్ట్ర శాఖ పిలుపు మేరకు సెప్టెంబర్ 1న హైదరాబాద్‌లోని ఇందిరాపార్కు వద్ద చేపట్టనున్న మహాధర్నను విజయవంతం చేయాలని మండల అధ్యక్షులు కోరం గోవర్ధన్ కోరారు. పెన్షన్ ప్రభుత్వ ఉద్యోగులకు టెన్షన్‌గా మారిందని, పాత పెన్షన్ విధానం అమలు జరిగేవరకు ఉద్యమం ఆగదని తెలిపారు. స్థానిక బాలికల ఉన్నత పాఠశాల ఊట్కూరులో మహాధర్నాకు సంబంధించిన గోడపత్రికను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి నరసింహారెడ్డి, గౌరవ మండల విద్యాధికారిని మాధవి, ప్రిన్సిపల్ కుసుమ, ఉపాధ్యాయులు భాస్కర్, అబ్దుల్ సలాం, ఆనంద్, కాసిం, విక్టర్ పాల్, చంద్రశేఖర్, శివరాజ్, సంతోష్, బాలు, రామేశ్వర్ రెడ్డి, శ్రీనివాస్, ఆనంద్ హాజీ, బాబా, మమత, మంజుల, సీఆర్పీలు భీమన్న, మహేష్‌తో పాటు పలు పాఠశాలల ఉపాధ్యాయులు, సంఘ సభ్యులు పాల్గొన్నారు.

## శ్రీశ్రీరంగనాయక స్వామి దేవస్థానాన్ని దర్శించుకున్న హైకోర్టు వనపర్తి పోర్టు పోలియో న్యాయమూర్తి



**శ్రీరంగాపూర్, ఆగస్టు 30 ప్రభాతవార్త:** శ్రీరంగాపూర్ మండల కేంద్రంలో గల శ్రీశ్రీరంగనాయక స్వామి దేవస్థానానికిహైకోర్టు వనపర్తి కోర్టు పోలియో జడ్జి శనివారం సాయంత్రం సందర్శించగా ఆలయ అర్చకులు వేదమంత్రాలతో స్వాగతం పలకడం జరిగింది. రంగనాయక స్వామి సన్నిధిలో అందరి పేరు మీద అర్చన చేసి తర్వాత దర్శనం చేసుకోవడం జరిగింది. ఆలయం యొక్క చరిత్రను ఆలయ అర్చకులు న్యాయమూర్తి అనిల్ కుమార్ కు వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా న్యాయమూర్తులు రజిని, కవిత, కళార్చన, శిరీష, అశ్విని తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థుల సామర్థ్యాలను పరిశీలించిన ఎంఈఓ

**లింగాల, ఆగస్టు30 ప్రభాతవార్త:** మండలంలోని లింగాల,అంబట్‌పల్లి గ్రామాలలోని ప్రాథమిక పాఠశాలలను ఆకస్మికంగా తనిఖీ చేసి,విద్యార్థుల సామర్థ్యాలనుఎంఈఓ బషిర్ అహ్మద్ పరిశీలించారు. 100 శాతం ఎఫ్ఆర్ఎస్ అపార్ ఐడి తప్పనిసరిగా నమోదు చేయాలని ఉపాధ్యాయులకు సూచించారు. విద్యార్థులు పాఠశాలకు హాజరు అయ్యే విధంగా చూడాలని, ప్రతి విద్యార్థి లాంగ్ ఆబ్సెంట్ కాకుండా చూడాలని ఉపాధ్యాయులకు సూచించారు. పాఠశాలకు సంబంధించిన పలు రకాల రికార్డులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.



ఉపాధ్యాయులకు సూచనలు ఇస్తున్న ఎంఈఓ బషిర్ అహ్మద్